ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

బుధ వారం, ఫిబ్రవరి 20, 2008

నాలుగవ సమావేశము, సంపుటము 2, నంబరు 2

సర్వజిత్ నామ సంవత్సర మాఘ శు. 14.

**WEDNESDAY, THE 20th FEBRUARY, 2008**

**FOURTH SESSION, VOLUME 2, NO.2**

**1 PHALGUN, 1929 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ - 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **అదనపు కార్యదర్శి** | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| **మార్షల్** | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
# అధికార నివేదిక

## బుధ వారం, ఫిబ్రవరి 20, 2008
## విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు :

2. స్వల్ప వ్యవధి ప్రశ్న సమాధానము :

3. సభా సమక్షంలో ఉంచిన పత్రము :

4. ప్రత్యేక ప్రస్తావన :
   మాచపాడు గ్రామ పాఠశాల ఉపాధ్యాయుల సస్పెన్షన్ ఎత్తివేత గురించి.

5. 311 వ నియమము క్రింద ప్రస్తావించిన అంశము :
   పిట్లం (హైదరాబాదు) చౌరాస్తా నుండి బొగ్గు గుడిసె చౌరాస్తా రోడ్డు (నిజాంసాగర్ ద్వారా) విస్తరణ గురించి.

6. గవర్నరు ప్రసంగంపై చర్చ :

* * * * *

# ఆంధ్రప్రదేశ్ విధాన మండలి

## బుధ వారం, తేది 20 ఫిబ్రవరి, 2008

**(సభ ఉదయం గం.10.00ని. లకు సమావేశమైంది. మిస్టర్ ఛైర్మన అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

### నక్షత్ర గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

### సిద్ధిపేట నుండి హుస్నాబాద్ వరకు రోడ్డు విస్తరణ

ప్రశ్న నెం.71 (787)
శ్రీ పి. సుధాకర్ రెడ్డి,

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) సిద్ధిపేట నుండి హుస్నాబాద్ వరకు రోడ్డు విస్తరణ ప్రతిపాదన ఏదైనా ఉందా ;

ఆ) అయితే, సదరు విస్తరణ కోసం, ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయించిన నిధుల పరిమాణం ఎంత;

ఇ) రాబోవు ఆర్థిక సంవత్సరంలో కావలసిన నిధులు ఎంత ?

<u>రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి. జీవన్ రెడ్డి )</u>

అ) అవునండి

ఆ) రూ.65.00 లక్షలుకేటాయించడమయింది.

ఇ) 2008-09 ఆర్థిక సంవత్సరం కోసం రూ.509.28 లక్షలు అవసరం కాగలదు.

***

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : సిద్ధి పేటు నుండి హస్నాబాద్ వరకు ఉన్న రోడ్డుని అత్యంత ప్రాధా న్యతగల రోడ్డుగా భావించాలి. ఎందుకంటే ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. కామారెడ్డి మొదలుకొని వరంగల్ వెళ్లే వరకు ప్రయాణీకులంతా అదే రోడ్డుపై వెళుతున్నారు. లారీలు, ఆటోలు, బస్సులు విపరీతంగా తిరుగుతుంటాయి. ఈ రోడ్డుని వెడల్పు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. మంత్రి గారు రూ.509 లక్షలతో పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ఈ రోడ్డుకి ఖచ్చితంగా నిధులు విడుదల చేసి, ఈ సంవత్సరంలో ఆ రోడ్డుని వైడెనింగ్ చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : గౌరవ సభ్యులు చెప్పినట్లు సిద్ధిపేట – హుస్నాబాద్ రోడ్డు ప్రధానమైనది. సిద్ధిపేట –హుస్నాబాద్ మధ్య లెంథ్ 40 కి.మీ. దాదాపు 30 కి.మీ. వరకు రోడ్డుని డబుల్ రోడ్డుగా మార్చడం జరిగింది. ఇంకా పది కి.మీ.ల రోడ్డు మిగిలిపాయింది. 2007–08 ఆర్థిక సంవత్సరంలో కి.మీ.38 నుండి 40 వరకు సంబంధించి రూ.68 లక్షలు కేటాయించాము. పనులు జరుగుతు న్నాయి. మిగిలిన 9 to 10 kmsలు డిఫరెంట్ స్ట్రెచెస్‌లో ఉన్నాయి. Between 8 to 10 రెండు కి.మీలు, Between 12 to 17.4 kms, 5.4 కి.మీ.లు, అలాగే between 17.9 kms నుండి 19.47 కి.మీ.లు this is roughly about 2 kms. వీటికి అవసరమయ్యే ఐదు కోట్ల రూపాయలు తప్పకుండా ఈ ఆర్థిక సంవత్సరంలో సి.ఆర్.ఎఫ్.లో ప్రతిపాదించడం జరిగింది. తప్పకుండా వీటి

మంజూరు పొంది 2008-09 సంవత్సరంలో పూర్తి చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. సుధాకరరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు సంతృప్తికరమైన సమధానం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

Q. No. 72 (1244) :

MR. CHAIRMAN : 2nd Question No. 72 (1244) is` postponed at the request of the Member.

**ఆంధ్రప్రదేశ్‌లో సుప్రీంకోర్టు, హైకోర్టు బెంచ్‌లు**

ప్రశ్న నెం. 73 (1192) ః
శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీమతి మసాల పద్మ, శ్రీ చిగురపాటి వరప్రసాద్

గౌరవనీయులైన న్యాయ, కోర్టుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) హైదరాబాదులో సుప్రీం కోర్టు బెంచిని, ఆంధ్రా, రాయలసీమ ప్రాంతాలలో హై కోర్టు బెంచీలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకొంటున్న చర్యలేమిటి?

సి) రాష్ట్రంలోని హైకోర్టు, జిల్లా కోర్టులలో ఎన్ని కేసులు పెండింగ్‌లో వున్నాయి.

<u>న్యాయ, కోర్టుల శాఖ మంత్రి (శ్రీ ఆర్. చంగారెడ్డి )</u>

అ) లేదండి
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) 31.12.2007 వ తేదీ నాటికి వున్న పెండింగ్ కేసులు.
ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు – 1,53,247.
(1) సివిలు – 1,37,990, (2) క్రిమినలు – 15,257.
జిల్లా కోర్టులు – 9,51,654
1) సివిలు – 4,78,046

(2) క్రిమినలు – 4,73,608

ఈ) గౌరవ హైకోర్టు సబార్డినేటు జుడీషియరీలోని కేసుల పరిష్కారం కోసం నిర్దిష్టమైన నియమా లను నిర్ణయించి, సంవత్సరంలో రెండు పర్యాయాలు పర్యవేక్షిస్తున్నది.

2. కేసుల పరిష్కారం కోసం, కేసులను లోక్ అదాలత్‌లకు పంపడమవుతున్నది.

3. క్రిమినలు కేసుల పరిష్కారం కోసం, జైళ్లలో కోర్టులను నిర్వహించవలసిందని మెజిస్ట్రేట్లను ఆదే శించడమయింది.

4. 2004 నుండి 2007 వరకు గల కాలంలో గౌరవ హైకోర్టు అభ్యర్థన ప్రకారం, 72 జూనియర్ సివిలు జడ్జీ కోర్టులు, 12 సీనియరు సివిలు జెడ్జీ కోర్టులు, 21 జిల్లా కోర్టులు (మొత్తం 105 కోర్టులను ) ఏర్పాటు చేయడమయింది.

5. కోర్టులలో కేసుల పెండెన్సీని తగ్గించేందుకోసం కేసులలో మధ్యవర్తిత్వం వహించడానికి, రాజీచేయ డానికి,వాటి పరిష్కారాల కోసం 23 జిల్లాలలో ఆరు శాశ్విత లోక్ అదాలత్‌లు, 23 లీగల్ సర్వీసెస్ సెక్రట రీలను ఏర్పాటు చేయడమయింది.

6. పది సంవత్సరాల వ్యవధి తరువాత 103 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లని రిక్రూట్ చేసుకోవడానికి ఉత్తర్వులను జారీ చేయడమయింది.

★★★

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, హై కోర్టులో, వివిధ క్రింద కోర్టుల్లో ఉన్న అప్పీల్స్ సుమారుగా 15,20 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమేనా ? వివిధ కోర్టుల్లో ఈ కేసులు ఉన్నందువల్ల ప్రజలకు సరైన న్యాయం అందడం లేదు. ఈ కోర్టులను ఇంకా అదనంగా పెంచాల్సిన అవసరం ఉందన్నది ప్రజలు అభిప్రాయపడుతున్నారు. దానికి అనుగుణంగా క్రింది స్థాయిలో కోర్టులు పెంచే ప్రతిపాదన చేస్తారా? సుప్రీంకోర్టు బెంచ్‌ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయా ల్సిన అవసరం ఉంది. ప్రజలంతా కూడా డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల గౌరవ ఛైర్మన్ గారు కూడా రాష్ట్రపతి గార్ని ఈ విషయమై కోరడం జరిగినట్లు పేపర్స్‌లో వచ్చింది. ఈ బెంచ్‌ని ఇక్కడ ఏర్పాటు చేయడం వల్ల సౌత్ ఇండియాలోనే కాకుండా, మహారాష్ట్ర ప్రాంతానికి, ఛత్తీస్‌ఘడ్‌లకు కూడా బాగా ఉపయోగకరంగా ఉంటుందని రిప్రజంటేషన్‌లో వివరించడం జరిగింది. హై కోర్టు బెంచ్‌లను ఆంధ్రా, రాయలసీమలో రెండింటిని పెంచాలనే ప్రతిపాదన చాలా కాలంగా ప్రభుత్వం దగ్గర ఉంది. ఈ బెంచ్‌ల ఏర్పాటు విషయంలో హై కోర్టు సుముఖంగా లేదని గతంలో ప్రభుత్వం చెప్పడం జరిగింది. తమిళనా డులోని మధురైలో, కర్నాటకలోని ధార్వాడ్‌లో, మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో, ఔరంగాబాద్‌లో , మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్, గ్వాలియర్‌లో, జబల్‌పూర్‌లోనూ ఈ హై కోర్టు బెంచ్‌లు ఉన్నాయని ఛైర్మన్‌గారు తన రిప్రజంటేషన్ స్పష్టంగా చెప్పారు. ఒకే రాష్ట్రంలో రెండు, మూడు బెంచెలు ఉండడమ న్నది పరిపాటిగా ఉంది. దీనిని మీరు హై కోర్టు వారితో కన్‌విన్స్ చేసి, సానుకూల నిర్ణయం తీసుకొని ఈ రాష్ట్రంలో రెండు హై కోర్టు బెంచీలను ఏర్పాటుచేయడానికి శ్రద్ధ తీసుకొంటుందా?

శ్రీ ఆర్. చంగారెడ్డి : గౌరవ సభ్యులు శ్రీ వీరభద్రరావు గారు కోర్టుల్లో పెండింగ్ కేసుల పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. అవి పది సంవత్సరాలుగా పేరుకుపోయాయని చెప్పారు. మన రాష్ట్రం, ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువగా డిస్‌పోజల్స్ చేయడం జరుగుతోంది. 1,30,990 కేసులకు గాను డిస్‌పోజ్ అయినవి 51,589 అని తెలియజేస్తున్నాను. అదే విధంగా క్రిమినల్ కేసులు, ఓపెనింగ్ బ్యాలెన్స్ 13367 ఉంటే డిస్‌పోజ్ కాబడినవి 10,133 డిస్‌పోజ్ అయ్యాయి. మిగిలినవి పెండింగ్‌లో

ఉన్నాయి. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రం ముందంజలో ఉందన్న విషయం గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఉ.10.10

పెండెన్సీని బట్టి ప్రభుత్వం, హైకోర్టు కావలసిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ముఖ్యంగా స్పెసిఫిక్ నార్మ్స్ ఫార్ములేట్ చేసి జ్యుడీషియల్ ఆఫీసర్సు హైకోర్టు ద్వారా డైరెక్షన్సు రెవ్యూ చేయడం జరుగుతున్నది. అదే విధంగా ప్రయారిటీ ఫిక్స్ చేసి, ఈ సీనియర్ సిటిజన్సు మెట్రమోనియల్ మేటర్స్, ల్యాండ్ అక్విజేషన్ వాటికి ప్రియారిటీ ఇచ్చి , ప్రాపర్టీ రైట్ కేసులలో, రేప్స్, సెక్షువల్ హరాస్ మెంట్ కేసులలో హైకోర్టు ప్రత్యేకంగా దాని మీద శ్రద్ధ వహించి లోయర్ కోర్టులకు అన్నింటికీ డైరెక్షన్స్ ఇచ్చి పీరియాడికల్ మానిటరింగ్ అండ్ రెవ్యూ కూడా చేయడం జరుగుతున్నది. మెజిస్ట్రేట్స్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి జైల్సులో కూడా కోర్టులు పెట్టి అండర్ ట్రెయల్సులో వున్న ప్రిజనర్సును విచారించి నిర్ణయాలు తీసుకోమని కూడా చెప్పడం జరుగుతోంది. అదే కాదు ఈ ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు కూడా ఏర్పాటు చేసి హైకోర్టు రివ్యూ చేయడం కూడా జరుగుతోంది. అంతే కాదు , జిల్లాలో కో ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసి, అక్కడ జిల్లా కలెక్టరు, జిల్లా జడ్జి , సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, సూపరింటెండెంట్ ఆఫ్ జైల్సు కమిటీగా ఏర్పాటు చేసి , క్రిమినల్ కేసులన్నీ కూడా ముందుగా ఎలా డిస్పోజల్ చేయాలన్న విధంగా కమిటీ మీట్ అయి మానిటరింగ్ చేసి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. అన్ని సివిల్ కోర్టులకూ కూడా స్ట్రిక్ట్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. అన్ని సివిల్ కోర్టులు సెక్షన్ 89 సివిల్ ప్రొసీజర్ కోడ్ ఇన్ లెటర్ అండ్ స్పిరిట్ ఇంప్లిమెంట్ చేయమని కోరడం జరిగింది.

హైకోర్టు జ్యుడీషియల్ ఆఫీసర్సుకు లోక్ అదాలత్ , మన సుప్రీం కోర్టు ప్రత్యేకమైన శ్రద్ధ వహించి , సెంట్రల్ గవర్నమెంట్, స్టేట్ గవర్నమెంటు కూడ ఇక్కడ హైకోర్టుతో సంప్రదించి ఈ కేసులన్నీ కూడా త్వరితగతిని పూర్తి చేయాలని చెప్పి , అప్పీల్‌కు వెడితే చాలా కాలం పడుతుంది, జాప్యం అవుతుందనే ఉద్దేశ్యంతో , లోక్ అదాలత్ కేసులన్నీ కూడా అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతున్నది. దాని వల్ల పెండెన్సీ కూడా చాలా తగ్గుతుందినే విషయం నేను సభా దృష్టికి తీసుకు వస్తున్నాను. హైకోర్టు వారు మంత్లీ మానిటరింగ్, డిస్పోజల్ కూడా చేస్తున్నారు. ఆ విధంగా పెండెన్సీ లేకుండా చేయడం జరుగుతోంది.Time and again the High Court has given instructions to all the judicial officers to give priority to dispose of the old cases and monitor it. సుప్రీం కోర్టు బెంచ్, మన హైదరాబాద్‌లో హైకోర్టు బెంచ్‌ని , రాయలసీమలో గాని, కోస్టల్ ఆంధ్రలో గానీ పెట్టే ప్రతిపాదనలు వున్నాయా అని కూడా అడిగారు. ప్రతిపాదనలు వచ్చాయి గాని, నిర్ణయం తీసుకోవడం, హైకోర్టు, సుప్రీం కోర్టు వంతు , కాబట్టి వాటికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. అవి పరిశీలనలో వున్నాయి. వాటి మీద నిర్ణయం తీసుకోలేదు. పర్స్యూ చేస్తున్నాము.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: సుప్రీం కోర్టు బెంచ్‌ని హైదరాబాదులో పెట్టాలని, హైకోర్టు బెంచ్‌ని ఆంధ్రలో పెట్టాలని చిరకాలంగా , అనేక సంవత్సరాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం జరిగింది. నాకు తెలిసి మీరు కూడా ఈ విషయాన్ని రాష్ట్రపతి గారి దృష్టికి ఈ విషయం తీసుకు పోవడం జరిగిందని తెలిసింది. మధ్యతరగతి వ్యక్తి సుప్రీం కోర్టుకు వెళ్లలేని స్థితి వుంది. అతను సుప్రీంకోర్టుకు పోవాలంటే వ్యయప్రయాసలు ఎంతో ఆర్థిక భారంతో కూడుకుని వుండటంతో వారు చాలా ఇబ్బందులు

పడవలసి వుంది. మధ్య ప్రదేశ్‌లో , మహారాష్ట్రలో వున్న ఈ బెంచ్ దక్షిణాది రాష్ట్రాలలో ఒక్క రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేయలేని దుస్థితి వుంది. ఈ సందర్భంలో , ఇంత విజ్ఞులు, ఇంత పకడ్బందీ కలిగిన నాయకత్వం కలిగిన మన రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు మంత్రి వర్యులు, ముఖ్యమంత్రి గారి సహాయం తీసుకోవడం ద్వారా కేంద్రం పై ఒత్తిడి తీసుకు రావడం ద్వారా త్వరితగతిని ఈ బెంచ్‌ను ఇక్కడ ఏర్పాటు చేసేలా చర్యలు తేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. అలాగే, హైకోర్టు బెంచ్‌ని కూడా ఆంధ్రా ప్రాంతంలో గానీ, రాయలసీమ ప్రాంతంలో గానీ పెట్టే విధంగా తప్పనిసరిగా పెట్టే చర్యలు చేప ట్టాల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని నేను కోరుతున్నాను. విపక్షలు లేకుండా సామాన్యుడికి న్యాయం అందుబాటులో వుండే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా నేను తెలియజేస్తు న్నాను.

శ్రీ బి. చంగల్రాయుడు : అధ్యక్షా, Delay of justice is denial of justice మీకు కూడా ఈ విషయం బాగా తెలుసు. తమరు కూడా ఆ వృత్తి నుంచే వచ్చారు. నేను కూడా దాడి వీర భద్ర రావు గారితో పూర్తిగా ఏకీభవిస్తూ, సుప్రీం కోర్టుకు బెంచికై రుద్ర రాజు గారు ఇచ్చిన ప్రతిపాదనతో ఆమోదిస్తూ, అవసరమైతే అఖిల పక్ష కమిటీని కేంద్రానికి పంపించి సుప్రీం కోర్టు బెంచిని హైదరాబా దులోనూ, హైకోర్టు బెంచిని ఒకటి తిరుపతిలోనూ, ఒకటి గుంటూరు లేక విజయవాడలలో పెట్టిస్తే బాగుంటుందనే విషయాన్ని తెలియజేసుకుంటూ, ఇక్కడ కొన్ని కోర్టులలో 100 కేసుల కంటే తక్కువ కేసులున్నాయి. కొన్ని చోట్ల వేయి కేసులకన్నా ఎక్కువ వున్నాయి. కాబట్టి దీనిని రేషనలైజ్ చేస్తే ఆయా కేసులు అక్కడికక్కడ త్వరితగతిని పరిష్కారం చేసే అవకాశం వుంటుందని మీ ద్వారా మంత్రి వర్యులకు తెలియజేసుకుంటున్నాను.

ఒక చిన్న ప్రశ్న అధ్యక్షా, స్టేట్‌లో అక్విటల్ పర్సెంటేజ్ ఎంతో ఒకసారి మంత్రి గారు తెలియ జేస్తే బాగుంటుంది.

శ్రీ బి. కమలాకర్ రావు : అధ్యక్షా, ఈ విషయమై తమరు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు హైదరాబాదులో ఒక విజ్ఞాపన పత్రం పంపించినట్లు వార్తలు వచ్చాయి. వాటిని మేం చదివాము. కాబట్టి దాని గురించి

హైకోర్టు బెంచ్‌లను వేరు వేరుగా పెట్టిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ దాడి వీర భద్ర రావు : అధ్యక్షా, ఇప్పుడు 5 లక్షల 51 వేల కేసులు జిల్లా కోర్టులో ఉన్నా యి. లక్షా 53 వేల కేసులు హైకోర్టులో పెండింగులో ఉన్నాయి. ఇందులో 5 సంవత్సరాలు దాటిని అప్పీల్సు ఎన్ని వున్నాయి? ఉన్నంతలో వీటిని డిసైడ్ చేయడానికి చాలా కాలం పట్టేట్టు వుంది. వీటిని డిసైడ్ చేయడానికి వున్న స్టాఫ్‌తో జస్టిస్ చేయడం చాలా కష్టంగా ఉంది. ఉన్న కోర్టులతో జస్టిస్ చేయడం ఇంపాసిబుల్. కాబట్టి ప్రభుత్వం సుప్రీం కోర్టు బెంచిని ఇక్కడ పెట్టేలా, అలాగే, హైకోర్టు బెంచ్‌ను రాయలసీమలో గాని, ఆంధ్రలో గానీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వచ్చి వాటిని ఇక్కడ తీసుకు వచ్చినట్లైతే కేసులు త్వరలో డిసైడ్ చేయడా నికి అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను.

తర్వాత, అందరం కూడా ఈ తీర్మానంపై ఏకగ్రీవంగా వున్నాం కాబట్టి, ఈ ఏకగ్రీవ తీర్మానాన్ని శాసన మండలిలో అందరం ప్రవేశ పెట్టినట్లైతే బాగుంటుందని కోరుతున్నాను. తీర్మానాన్ని ప్రతిపాదించాల్సిందిగా కోరుతున్నాను.

ఉ.10.20

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు ఈ కేసుల పెండింగ్ గురించి చాలా వివరాలు ఇచ్చారు సంతోషం. ఇప్పుడు బెంచ్‌లు రావడంలో ఒకవేళ ఏదైనా ఆలస్యమైనా సరే, విద్యాశాఖ పూర్తిగా స్థంభించి పోయిన అయిదు, ఆరు అంశాలు హైకోర్టుకో ఉన్నాయి. వీటన్నింటిని ఒక లిస్ట్ అవుట్ సేసి, సకాలంలో డిస్పోజ్ చేయాలని ఉమ్మడి సర్వీసు రూల్స్, డి.యస్.సి, అంబేత్కర్ స్టడీ సర్కిల్ సంబంధించిన విషయాలన్నీ ఒక లిస్ట్ చేసి. హైకోర్టులో డిస్పోస్ కాకపోతే, లిస్ట్ అవుట్ చేసి త్వరగా డిస్పోజ్ చేయిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, మినిష్టర్‌గారు చాలా సీనియర్ మినిష్టర్‌గారు, ఎంతో అనుభవం ఉంది. ప్రతిపాదనలు హైకోర్టుకు, సుప్రీం కోర్టుకు పంపిస్తామంటున్నారు. అట్లా పంపిస్తే కాదు. దీనికి పొలిటికల్ విల్ కావాలి, పొలిటికల్ విల్ ఉండి, ఒత్తిడి చేస్తే తప్ప సుప్రీంకోర్టు బ్రాంచ్ హైదరాబాదుకు, హైకోర్టు బ్రాంచ్ ఆంధ్ర, రాయలసీమకు పోదు.

ఎందుకంటే, మంత్రిగారు చెపుతున్నారు, కొన్ని పెండిగ్ కేసులున్నాయి కొన్ని పరిష్కారం కావడం లేదని. కోర్టుకు పోయిన వాళ్లకు తెలుస్తుంది అధ్యక్షా, అక్కడ ఎన్ని ఇబ్బందులున్నాయే. ఒడిపోయిన వాళ్లు అక్కడే ఏడుస్తున్నారు, గెలిచిన వాళ్లు ఇంటికి వచ్చి ఏడుస్తున్నారు. ఎన్ని ఇబ్బందులున్నాయంటే, తిరిగి, తిరిగి పరేషాన్ అయిపోతున్నారు. మేము డిల్లీకి ఏకీకృత సర్వీసు రూల్స్ కోసం, నేను ముఖ్యమంత్రిగారు తిరిగి తిరిగి పరేషాన్ అవుతున్నాము, అది రాదు పోదు.

కాబట్టి, హైదరాబాద్‌కి సుప్రీంకోర్టు బ్రాంచ్ వస్తే, మేము డిల్లీకి వెళ్లవలసిన అవసరం ఉండదు. అట్లాగే, చాలా మంది వెళ్లవలసిన అవసరం ఉండదు. హైకోర్టు కొరకు హైదరాబాద్‌కి ఆంధ్ర నుండి రాయలసీమనుండి ఎంతోమంది, ఎన్నోరకాల పరేషాన్‌లతో వస్తున్నారు. ఒకసారి, హైకోర్టుకు పోతే, వాళ్లు ఏవిధంగా కూర్చుంటారు, పిలిచినా పలకరు, వాళ్లను గిచ్చితేకూడా వారికి అర్థం కాదు. కాబట్టి వారి పరేషాన్ పోవాలంటే, కచ్చితంగా వాటి బ్రాంచెస్ ఇక్కడ ఉంటే, చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. జడ్జి పోస్టులను కూడా కాళీ లేకుండా చూసుకోవలసిన అవసరం ఉంది. టీచర్ పోస్టులు ఎట్లా కాళీలుంటున్నాయే, జడ్జి పోస్టులు కూడా అవిధంగా ఖాళీలుంటున్నాయి.

శ్రీమతి మసాల పద్మజ : అధ్యక్షా, హైకోర్టు బెంచ్ ఎప్పటినుంచో రాయలశీమ ఏరియాలోగాని, ఆంధ్రా ప్రాంతంలోగాని పెట్టాలని ఉంది. మీరు కూడా కర్నూల్ జిల్లాకు చెందినవారే కాబట్టి. హైకోర్టుబెంచ్ ప్రతిపాధించినప్పుడు రాయలసీమ ఏరియాలో కర్నూల్‌లో పెడితేబాగుంటుంది. ఎందుకంటే, హైకోర్టుబెంచ్ అక్కడకు రావాలని కర్నూల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛఅయిఉన్నది.

మిష్టర్ ఛైర్మన్: కర్నూల్‌లో ఇంతకుముందే క్యాపిటల్ పెట్టారు.

శ్రీమతి మసాల పద్మజాః అందుకే అధ్య క్షా, హైకోర్టు బెంచ్ అక్కడ పెట్టడానికి ప్రతిపాదన చేస్తే బాగుంటుందని నా ఉద్దేశం.

శ్రీ కనుమూరి బాపిరాజుః అధ్యక్షా, రెండు దశబ్దాల నుంచి ఈ ప్రపోజల్ ఉంటానే ఉంది. అందరి కన్వినియోన్స్ కోసం సుప్రీం కోర్టు బెంచ్ హైదరాబాద్‌లో, హైకోర్టుబెంచ్ తిరుపతిలో గాని విజయవాడలో పెట్టాలని వుంది. రెండు దశాబ్దాల క్రిదనున్నటువంటి కౌన్సిల్‌ను కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ఇనీషియోట్‌చేసి తీసుకొని తేగలిగారు కాటట్టి. ఆయన ఇనిషియోట్ చేస్తే మనమందరం యున్యానిమస్‌గా రిజల్యూషన్ పాస్ చేస్తే, తప్పనిసరిగా అవుతుందని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ టి.శ్రీనివాసులుః అధ్యక్షా, ఈ సుప్రీమ్ కోర్టు బెంచెస్, హైకోర్టు బెంచెస్ అవసరం మోహన్ రెడ్డి గారు చెప్పినట్లు, not it deserves any political will, but an Act of Parliament is required. We should have some guidelines. Otherwise, they have been asking for establishment of Courts, all over the country. We have such courts in Punjab, Maharashtra, but there should be some guidelines. How can a High Court Bench or Supreme Court Bench is established. These guidelines can be formulated by an Act of Parliament.

MR.CHAIRMAN: They will follow the procedure.

SRI T.SRINIVASULU: No, the procedure is at the whims and fancies of the Chief Justice. The relationship between the Chief Minister and the Chief Justice goes a long way. Or the Ruling Party and the Chief Justice. This should not be like that. There should be some clear condition.

మిష్టర్ ఛైర్మన్ః ఒకటి ఇది కొంచెం డెలికేట్ మ్యటర్ బికాజ్ కోర్టు ఉన్నా, స్టాఫ్ ఉన్నా తీర్పులు కొంచెం ఆలస్యంగా వస్తుందని, వారుచెప్పారు. 2nd thing ఏమిటంటే, మీరు చేసిన చర్యలకు అనుకూలంగా ఏదైనా all party delegation డిల్లీకి తీసుకువెళ్లతారా?

SRI T.SRINIVASULU: I am asking for an Act of Parliament to put a condition to have a Bench.

MR.CHAIRMAN: You can always recommend.

శ్రీ ఆర్.చెంగారెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు వారు చెప్పిన అంశాలను నేను కూడా ఏకీభవిస్తున్నాను. కాని, ప్రతిపాదనలు వచ్చాయి, వాటిని ఇంతకుముందు పంపించడం కూడా జరిగింది. అవి హైకోర్టుబెంచేస్ జిల్లాలలో, సుప్రీంకోర్టు బెంచ్‌ని హైదరాబాద్‌లో పెట్టాలనే అంశాలు పరిశీలనలో ఉన్నాయి. ప్రత్యేకంగా మొన్న Law Minister’s conference కి వెళ్లినప్పుడు కూడా, లా మినిష్టర్‌ని ప్రత్యేకంగా కలిసి కూడా నేను వారిని అడిగాను. హైకోర్టు, సుప్రీంకోర్టు వాళ్లు, ఏమి నిర్ణయం తీసుకుంటారో చూద్దాము. తరువాత దాని గురించి ఆలోచన చేస్తామని వారు కూడా అన్నారు. కాబట్టి, మేము సుప్రీంకోర్టు, హైకోర్టును కూడా రిక్వెస్ట్ చేయడం జరుగుతుంది. హైకోర్టు,

సుప్రీంకోర్టును కూడా పంపించడం జరుగుతుంది. అక్కడ నుంచి ఏదైనా వచ్చినప్పుడు, తప్పక ఇది పరిశీలన చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనల ప్రకారం, మేము కూడా ..... (మైక్ కట్ అయినది)

మిష్టర్ ఛైర్మన్ః సార్ ఒక్కటిసార్ కైండ్లీ బేర్, ప్రక్క రాష్ట్రలలో విస్తీర్ణంలోగాని, పాపులేషన్‌లోగాని చిన్నదైన తమిళనాడులో బెంచ్ ఉంది, కర్నాటకలో వుంది, మహారాష్ట్రలో వుంది. కాబట్టి సాధించడానికి కొంత గట్టి చర్యలు, ఇక్కడ తీర్మానంగాని, లేకపోతే ఆఖిల పక్షం ద్వారా తీసుకురావడానికి అవకాశం, ఆ ఉద్దేశం ఏమైనా ఉందా? అని అడుగుతున్నాను.

శ్రీ ఆర్.చెంగారెడ్డిః ప్రయత్నం చేద్దాం అధ్యక్షా, దీనిలో తీర్మానం అవసరం లేదు.

MR.CHAIRMAN: Delegation?

SRI R.CHENGAREDDY: We will pursue the matter.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావుః తీర్మానం చేస్తే, మీరు సుప్రీంకోర్టుమీద వత్తిడి తీసుకురావడానికి పనికి వస్తుంది.

SRI. R. CHENGA REDDY :Already the ball is in the Court of Supreme Court, కాబట్టి we will pursue the matter. తరువాత సభ్యులు వీరభద్రరావుగారు పెండిగ్ కేసుల గురించి అడిగారు. మేము ఎటువంటి స్టెప్స్ తీసుకుంటున్నది వారికి చెప్పాను. డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చినతరువాత చాలా కోర్టులు పెట్టడం జరిగిందని సమాధానంలో కూడా చెప్పడం జరిగింది. అంతకుముందు 10 సంవత్సరాలు లేని కోర్టులు కూడా, ఇప్పుడు రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వంలో పెట్టి, ఈ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ గాని, గవర్నమెంట్ ప్లీడర్స్‌గాని అందరిని కూడా వేయడం జరుగుతుంది. త్వరితగతిన ఈ పెండెన్సీని కూడా పూర్తి చేయడానికి అన్నివిధాల మేము ప్రయత్నం చేస్తున్నాము.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావుః మీరు సుప్రీంకోర్టుమీద వత్తిడి తీసుకురావడానికిగాని, కేంద్రప్రభుత్వంమీద వత్తిడి తీసుకురావడానికి, ఇక్కడ తీర్మానం చేస్తే అది మీకు పనికివస్తుంది. హౌస్‌లో అన్నీ పార్టీలు కలిసి, హౌస్ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లయితే దాని క్రెడిబులిటీ వేరే ఉంటంది. It is upper House. ఈ అప్పర్ హౌస్‌కి ఉన్న విలువను బట్టి, ఛైర్మన్‌గారు కూడా సలహా ఇచ్చారు. దానిని దృష్టిలోకి తీసుకొని మీరు తీర్మానం ప్రతిపాదించండి.

SRI R.CHENGAREDDY: We will pursue the matter, తీర్మానం పెట్టాల్సిన అవసరం ఏమీ లేదు. పర్స్యూ చేసి మనం వీలైనంత త్వరలో దానిని సాధించడానికి ప్రయత్నం చేస్తాను.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: ఇక్కడ సుప్రీంకోర్టు తాలుకు బెంచ్ పెట్టాలని, హైకోర్టు తాలుకు బెంచ్ పెట్టాలని మేము తీర్మానం ప్రతిపాధిస్తున్నాం, మీరు చేయండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, మా లా మినిష్టర్‌గారు చాలా సీనియర్ మినిష్టర్. Seasoned politician also. He knows it very well. ఇక్కడ సభ్యులే కాదు, అన్ని రాజకీయపార్టీలకు అందరికీ కూడా ఏకాభిప్రాయం ఉంది. దీనిలో ఏమీ అనుమానం లేదు. అదిలేనప్పుడు, మేము ఏకాభిప్రాయంతో ఉన్నామనడానికి రిజల్యూషన్ పనికివస్తుంది. అందులో ఇది జుడీషియరీకి సంబంధించినది. సుప్రీంకోర్టుకు సంబంధించినది, క్యాటగారికల్‌గా చెప్పినారు. మేము పర్స్యూచేస్తాము, దానిని చేయడానికి అన్ని విధాల ప్రయత్నం చేస్తామని చెప్పినారు. ఆ కాన్ఫిడెన్స్‌ను మీరందరూ కూడా ఇంపోజ్ చేయవలసిన అవసరం వుంది. దీనికి రిజల్యూషన్ అవసరం లేదు. సభ్యులు చెప్పనటువంటి అభిప్రాయంతో ప్రభుత్వం పూర్తిగా ఏకీభవిస్తుంది. అటువంటి ప్రయత్నం జరుగుతూవుంది. I request you to go to next question.

శ్రీ చేరుపల్లి శీతారాములు: అధ్యక్షా, ఏకీభవించిన తరువాత తీర్మానం పెడితే మంచిది కదా సార్.

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఇది జుడీషియరీకి సంబంధించింది, సుప్రీంకోర్టులో, హైకోర్టులో జరగాల్సినటువంటిది. ఇదేదో మన రాజకీయపార్టీలుపోయి రిప్రజంట్ చేసే ఇస్యూ కాదు. రేవంత్ రెడ్డిగారు మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు మీరూ ప్రయత్నం చేశారు. అంతకుముందు మేమూ ప్రయత్నం చేశాము, ఇప్పుడూ చేస్తున్నాము. Definitely we will pursue it on those lines. Please leave it there.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, రాజకీయమైన నిర్ణయం జరిగితేనే కచ్చితంగా వస్తుంది, లేకపోతే రాదు.

ప.10.30

శ్రీ సుబ్బారెడ్డి :- ఒకవేళ ప్రభుత్వం ఎందుకో తీర్మాణం చేయడానికి వెనుక ముందు ఆడుతుంది . అందులో సీనియర్ న్యాయవాదుల బృందాన్ని సెంట్రల్ గవర్నమెంటు దగ్గరకు డెలిగేషన్‌గా పంపించే దానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా?

శ్రీ చుక్కా రామయ్య :- సుప్రీం కోర్టు ఈ మధ్యనే ఈ విషయం మీద చర్చించింది . దీని మీద ఒక నిర్ణయం కూడా ఇచ్చింది . ఆ నిర్ణయం కాపీ మాకు ప్రభుత్వం ఏమైనా సప్లై చేస్తుందా?

ఎస్.ఎ.టిలకు ఒకే సంచాలక కార్యాలయం

ప్రశ్న నెం . 74 (736)

శ్రీ జూపూడి ప్రభాకరరావు:-

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

అ) ఎస్.సి, ఎస్.టిలు, ఇతరులకు ఒకే సంచాలక కార్యాలయాన్ని స్థాపించుటకు ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) అయినచో, ఆ వివరములేవి?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ. పి. సుభాష్ చంద్రబోస్) ః

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ జూపూడి ప్రభాకర రావు:- సార్, ఇటీవల దాదాపు రెండు నెలల నుంచి ఈ రాష్ట్రంలో నడుస్తున్నటువంటి ఒక మూడు రెసిడెన్షియల్ పాఠశాలలను విద్యారంగంలో ఉన్నటువంటి వాటిని, విద్యా మినిస్టరు గారి అండర్‌లో ఉన్నవి, సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారి అండర్‌లో ఉన్నవి అదే విధంగా ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ గారి అండర్‌లో ఉన్న ఈ మూడు సోషల్ వెల్ఫేర్ సొసైటీస్‌ను కలిపి ఒక డైరెక్టరేటుగా చేసి ఒక పెద్ద అంబ్రెల్లా క్రిందకు ఈ మూడబింటిని తేవాలని ఒక ప్రతిపాదన ఈ రాష్ట్రంలో పుంకాను పుంకానులుగా వ్యాపించింది . దాని మీద సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు, విద్యా శాఖ మినిస్టరు గారు, ట్రైబల్ మినిస్టరు గారు కలిపి రెండు మూడు సెమినార్‌లు పెట్టడం జరిగింది . ఆ సంబంధిత విద్యా సంస్థల్లో పని చేస్తున్నటువంటి యూనియన్సును కూడా తీసుకువచ్చి వాళ్ల అభిప్రాయాలు కూడా తీసుకోవడం జరిగింది . అదే విధంగా బయట ఉన్నటువంటి యన్.జి.ఓస్, దళిత ఆర్గనైజేషన్సు వీళ్లందరిని కూడా కలిసి మాట్లాడటం జరిగింది . ఇవన్నీ ఉన్నప్పుడు మినిస్టరు గారు అలాంటిది ఏమీ లేదు అని చెబితే ఎవరిని నమ్మాలో అర్థం కావడం లేదు . కాబట్టి ఇది దళితులకు సంబంధించినటువంటి ఒక పెద్ద సబ్జెక్టు . 97 శాతం దళితులందరూ కూడా ప్రభుత్వం ఇచ్చేటటువంటి విద్య మీద హస్టళ్ల మీద ఆధారపడి 1971 నుంచి ఇప్పటి దాకా వస్తున్నటువంటి ఒక పెద్ద విద్యా సంస్థ . దీని ద్వారా మాలాంటి వాళ్లం అందరం చదువుకొని పైకొచ్చి ఈ రోజు ఇక్కడ ఉండటం కూడా జరిగింది . కాబట్టి ఈ సంస్థలన్నింటినీ కలిపి ఒక డైరెక్టరేటు అనో లేకపోతే ఇంకొక సంస్థగా తయారు చేసే అభిప్రాయం ప్రభుత్వం దగ్గర ఉన్నట్లుగా పేపర్లో వచ్చింది . మా భయం అంతా ఏమిటంటే ప్రభుత్వం ద్వారా చదువుకొని, ఉద్యోగాలు సంపాదించుకొని ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నటువంటి పేద దళిత కుటుంబాలను నిర్వీర్యం చేయదల్చుకున్నారా లేకపోతే అభివృద్ధి చేయదల్చుకున్నారా? ఈ రెండింటిలో అభివృద్ధి చేయదల్చుకుంటే ఇప్పుడున్నటువంటి విధానం కన్నా స్పష్టమైన సైంటిఫిక్ విధానం మన దగ్గర ఏమైనా ఉందంటే దానికి మాకు ఎలాంటి ఆబ్జెక్షన్ లేదు .

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్:- సార్, వారి ప్రశ్నలో కామన్ డైరెక్టరేట్ ప్రతిపాదన ఏదైనా ఉందా అని అడిగితే నేను లేదు అని చెప్పాను . దీనికి ఈ Federation of Residential school teachers, employees organization, A.P. Educational Institutions Society, A.P. Tribal Welfare Educational Society. మూడు సొసైటీల యొక్క టీచర్సు ఎంప్లాయీస్ కూడా they have given a representation to the Government with a request to form a common society . దాని మీద గౌరవ ముఖ్యమంత్రిగారు మూడు సొసైటీల కార్యదర్శులతో ఒక కమిటీని అక్కడ కాన్స్టిట్యూట్ చేసి ఎగ్జామిన్ చేసి ఒక డీటైల్డ్ రిపోర్టు సబ్‌మిట్ చేయమన్నారు . ఆ ముగ్గురు ఆ కమిటీ ఇచ్చిన రికమండేషన్సు the three societies shall function under the

control of a common society but not under the Directorate. The common society would deal in respect of policy of certain aspects on economic matters, infrastructure facilities, procurement procedure, training of teaching personnel, Common Recruitment Board duly formed for Common Service Rules .వీటన్నింటి మీద ఎగ్జామిన్ చేసి ఒక డీటైల్డ్ రిపోర్టు గవర్నమెంటుకు సబ్‌మిట్ చేస్తే the entire subject is dealt with by the Education Department . I am requesting the Hon'ble Member, if he requires any further information, please contact the Education Department since the file is with the Education Department.

శ్రీ జూపూడి ప్రభాకరరావు:- సార్, టెలిఫోనులో please contact so and so number వచ్చినట్లుగా I think it is not correct ఈ రాష్ట్రంలో రెండు కోట్ల దళితులకు సంబంధించినటువంటి సమస్య ఇది . ఈ సమస్యను కామన్ డైరెక్టరేటు నుంచి కాకుండా మళ్లా కామన్ సొసైటీగా ఈ రోజు చెబుతున్నారు . ఎవరో అసోషియేషన్సు అడిగాయని లేకపోతే విద్యార్థి సంఘాలు అడిగాయని చెబుతున్నారు . ఇది మాత్రం కరెక్టు కాదు. మాకున్నటువంటి ఇన్‌ఫర్‌మేషన్ ప్రకారం సోషల్ వెల్‌ఫేర్, ట్రైబల్ వెల్‌ఫేర్ అదే విధంగా ఈ విద్యను అందించే ఈ విద్యా డిపార్టుమెంటు ద్వారా చదువుకుంటున్నటువంటి విద్యార్థులందరూ కూడా మీరు కొత్తగా తెరవబోయే కామన్ సొసైటీస్ గానీ, డైరెక్టరేటు గానీ నిజంగా పేద ప్రజలకు, పేద విద్యార్థులకు, బడుగులకు ఏ విధంగా సహాయం చేయబోతుందో కూడా స్పష్టంగా చెప్పాలి . ఇప్పుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నది 1971 లో ప్రారంభించినటువంటి ఈ సంస్థలు 2008 దాకా బ్రహ్మాండంగా విద్యను అందించాయి . ఐ.ఐ.టీస్‌లో, జిప్‌మార్‌లో, ఫారెన్‌లో ఉన్నటువంటి యస్.సీలు, యస్.టీలకు సంబంధించినటువంటి విద్యార్థులు ఉన్నారు . Even corporate sectorలో ఇవ్వలేనటువంటి విద్య గానీ, Even Corporate sectorలో ఇవ్వలేని ట్రైనింగు కోచింగ్సు గానీ, EAMCET గానీ IIT గానీ ఈ విద్యా సంస్థలు ఇచ్చినటువంటి అవకాశాలు కూడా ఉన్నాయి . ఈ రోజు we are very proud of this Government . ఎందుకంటే ఈ రోజు బ్రహ్మాండంగా రెసిడెన్షియల్ స్కూల్సు విస్తరిస్తున్నాయి . ఇంకా పెరుగుతోంది . రెండు కోట్ల మంది దళితులకు అవకాశాలు వస్తున్నాయి . 80 శాతం మంది దళితులు ఇక్కడికి వస్తున్నారు అని మనం చెప్పుకునే క్రమంలో ఇది ఏ విధంగా దారి తీస్తోందని ఒక భయాందోళన మాలో ఉన్నది .

శ్రీ చుక్కా రామయ్య:- కామన్ సొసైటీ యొక్క ప్రతిపాదన ఉపాధ్యాయ సంఘాలు చేశాయా లేక కొంత మంది ప్రభుత్వ అధికారులు సూచించారా, ఎవరు సూచించారో దీన్ని స్పష్టంగా చెప్పాలని మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- మంత్రిగారు చెబుతూ ఈ సమస్య విద్యాశాఖకు, సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించినదని చెప్పారు . ఈ కామన్ సొసైటీ మీద కొన్ని సందేహాలు ఉన్న మాట మాత్రం వాస్తవమే . కాబట్టి సందేహాలు నివృత్తి చేయడం కోసం విద్యాశాఖ మంత్రిగారు, సాంఘిక సంక్షేమ మంత్రిగారు ఇరువురు కూడా శాసన మండలి, శాసన సభలో ఉన్నటువంటి ఈ సబ్జెక్టు మీద తెలుసుకోవాలనే టటువంటి కోరిక . వాళ్లకు న్యాయం చేయాలనేటటువంటి ఆలోచన ఉన్నటువంటి సభ్యులను కూర్చోబెట్టి ఒకసారి చర్చిస్తే బాగుంటుంది. అది చేయడానికి మీకేమైనా అభ్యంతరం ఉందా లేదా అని మీ ద్వారా అడుగుతున్నాను .

ఉ.10.40

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ : ఈ సబ్జెక్టు పై సాంఘీక సంక్షేమ శాఖకు సంబంధించినంత వరకు నేను సమాధానం చెప్పాను. ఈ మొత్తం సబ్జక్టు అంతా గూడా విద్యా శాఖనే చూస్తున్నది. మాకు టీచర్సు ఫెడరేషన్ వాళ్లు ఇచ్చినటువంటి వినతుల మీద ఆధారంగానే మరి గౌరవ ముఖ్య మంత్రి గారు మూడు సొసైటీలకు సంబంధించిన ఉన్నతాధికారులతో ఒక కమిటిని constitute చేశారు. వారిచ్చిన recommendations మీద detailedగా పరిశీలన చేయమని విద్యాశాఖకు సంబంధించినది కావున వారికే అప్పచెప్పడం జరిగింది. మీరు వివరంగా కావాలంటే అంతా విద్యాశాఖ వారి దగ్గర వున్నాయని చెప్పాం . వారినే ప్రశ్నలు వేసి పరిశీలించుకోవాలని చెప్పడం జరిగింది. ముఖ్యంగా వివరాలు అన్ని విద్యాశాఖా వారి వద్దనే వున్నాయి. తగిన సమాచారం మా వద్ద లేదు .

(అంతరాయం)

శ్రీ డి.రామిరెడ్డి: ఈ ప్రశ్నలో మంత్రి గారు, ప్రభాకర్ రావు గారు అర్థం చేసుకోవాల్సింది, సొసైటీలో కేవలం సిలబసు, ట్రైనింగ్, సర్వీసు రూల్సు వాటిని తయారు చేయడానికేనా, బడ్జెటు కూడా అన్ని కలిపేసి కంట్రోలు చేయడానికా, లేక అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేకంగా వుంటుందా. అడ్మి నిస్ట్రేషన్ కూడా పాఠశాల విద్యా శాఖా మంత్రి గారి దగ్గర వుంటుందా అనేది తెలిపోతే క్లియర్‌గా వుంటుంది.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి గారిని సూటిగా అడుగుతున్నాం .మేము అడిగే ప్రశ్నలో క్రొత్తగా ఏర్పాటు చేసేటటువంటి సొసైటిలో రిక్రూట్‌మెంటు ఏదైతే బాలబాలికలను చేర్చుకుంటామో, ఆ చేర్చుకునేటటువంటి యొక్క రిజర్వేషన్ కోటా యథావిథిగా వుంటుందా, లేకపోతే కామన్ సొసైటిలో జనరల్ రిక్రూట్‌మెంటు జరుగుతుందా అనేది స్పష్టం చేయవల్సిందిగా కోరుతున్నాం .

(అంతరాయం)

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా, మన రాష్ట్రములో పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం తీసుకువచ్చే రెసిడెన్షియల్ పాఠశాలలు మూడు విభాగాలుగా నడుస్తున్నాయి. మంచి పేరు కూడా రాష్ట్రంలో ఆ విభాగాలకు వచ్చింది. ఇటువంటి పరిస్థితుల్లో గతంలో సొసైటీగా వున్న దాన్ని ఈ గ్రామీణ ప్రాంతాల్లోని పేద, బడుగు, బలహీన వర్గాలకు అందించడం కోసం , హడావిడిగా విడిపించి, సొసైటిలుగా ఏర్పాటు చేశారు. మళ్లీ ఈ రోజు యూనియన్లు కోరకపోయినా, కోరినాయనే సాకుతో మళ్లీ ఈ మధ్యన ఏకం చెయాలనే ఉద్దేశంతో సమావేశం కూడా పెట్టారు. దాని మీద వివిధ రకాల ఆలోచనలు మేము కూడా ఇచ్చాం . ఆలోచన చేయకుండా కామన్ సొసైటి అని ఇచ్చారు. దీనిపై సమాధానాన్ని కోరుతున్నాం .

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా , మూడు వ్యవస్థలు కూడా ఆంధ్ర ప్రదేశ్‌లో ఒకే రకమైనటువంటి సొసైటిలు విద్యార్థులకు ప్రయోజనాలను కలుగజేస్తున్నాయి. కాబట్టి ముగ్గురు డైరెక్టర్లు, ముగ్గురు సెక్రటరీలు, ఇదంతా ఖర్చుతో కూడాకున్నది కాబట్టి ఈ మూడింటిని ఒకే డైరెక్టరేట్ క్రిందకు చేస్తే బాగుంటుందని ఆలోచన, సలహా మేము ఇదివరకు ఇచ్చినది వాస్తవమే. మళ్లీ కమిటి వేసి, సొసైటి అంటే దాని యొక్క స్టేటస్ తగ్గుతుంది. డైరెక్టరేటు వున్నట్లయితే, అనుకున్నటువంటి ప్రయోజనం వుంటుందని మీద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఇది చాలా పెద్ద సబ్జక్టు. ముఖ్యమంత్రి గారు

ఎన్నో ప్రయోజనాలు విద్యార్థులకు కలుగజేస్తున్నారు. కావున దీనిని చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరుతూ, శ్రీ కె. రంగారావు, మంత్రి గారు గౌరవ డాక్టరేటు పట్టాను అందుకుని మొట్ట మొదటిసారిగా సభకు వచ్చినందుకు శాసన మండలి తరుపున వారికి మా హృ దయపూర్వకమైనటువంటి అభినందనలు తెలియజేయవల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సుబ్బారెడ్డిగారు, చివరిది, చిన్నది సప్లిమెంటరీ,

శ్రీ పి. సుబ్బా రెడ్డి : అధ్యక్షా, శ్రీ డాక్టర్ రంగారావు గారికి మా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సభ్యులు అందరూ చాలా సంతోషంగా వున్నారు. మంత్రి గారు మీకు గౌరవ డాక్టరేట్ వచ్చినందుకు మీకు సభ తరువున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బా రెడ్డి : మీద్వారా గౌరవ మంత్రిగారికి నేను రిక్వెస్టు చేసేదేమంటే ముఖ్యమంత్రి గారి చొరువతోటి, ఈ రాష్ట్రములో వున్నటువంటి ఆంధ్ర ప్రదేశ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్సిటిటూషన్ సొసైటి, ఆంధ్ర ప్రదేశ్ సోషియల్ వెల్ఫేర్, ఆంధ్ర ప్రదేశ్ గిరిజన గురుకుల విద్యా సంస్థ లకు సంబంధించిన 636 స్కూళ్లను, ఒకే సొసైటి క్రిందకు, అంటే ఒకే డైరెక్టరేట్ క్రిందకు తీసుకురావలెననే తపనతో, అందరు మంత్రులతో సమావేశం పెట్టారు. సమావేశానికి మమ్ము లనుకూడా ఆహ్వానించారు. సంబంధింత మంత్రి గారు కూడా సమావేశానికి వచ్చారు. వారు చెప్పినటువంటి విద్యాశాఖనే మొత్తం వ్యవహారం చూస్తున్నది వాస్తవమే. కావున విద్యాశాఖామంత్రి గారి ద్వారాపూర్తి వివరాలు మాకు ఇస్తే, మా సలహాలు కూడా తీసుకుని దానిని finalise చేస్తే బాగుంటుందని మా అభిప్రాయం .

శ్రీ చుక్కా రామయ్య : ఒక్క సప్లిమెంటరి, మంత్రి గారు నాకు సంబంధించినది కాదు అని అంటున్నారు, విద్యా శాఖా మంత్రి గారిది అని చెబుతున్నారు కావున విద్యా శాఖా మంత్రి గారిని పిలిపించి సమాధానం చెప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర్ రావు: SRI JUPUDI PRABHAKARA RAO: Mr. Chairman, Sir, when I posed a question to the Hon'ble Minister for Education concerned, I don't understand as to how the Hon'ble Minister for Social Welfare is giving reply.

(అంతరాయం)

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ : అధ్యక్షా, దీనిపైన గారవ విద్యా శాఖా మంత్రి గారు రెండు, మూడు సార్లు గౌరవ శాసన సభ్యులలో, గౌరవ మండలి సభ్యులతో టీచర్సు ఫెడరేషన్ సభ్యులతో సమావేశమైంది. ఆ డిటైల్సు అన్ని వారి వద్దనే వున్నాయి. ఈ విషయం కూడా సభ్యులకు తెలుసు.

(అంతరాయం)

సార్, మళ్లీ సమావేశం పెట్టమని సభ్యులు కోరుతున్నారు. ఇప్పటికి రెండు, మూడు పర్యాయాలు సమావేశంలు జరిగాయి. ఇప్పటికే అంతా ఎక్సర్‌సైజ్ చేశారు. మళ్లీ furtherగా విద్యాశాఖా వారితో చర్చించి చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: సార్ ముగ్గురు సెక్రటరీలతో కమిటీ వేశారు. ఆ కమిటిలో పిల్లల యొక్క అడ్మిషన్స్‌లు సాంఘీక సంక్షేమ శాఖకు సంబంధించినటువంటిది కాదు. రిక్రూట్‌మెంటు, సొసైటి, పార్మెట్సు అంతా విద్యా శాఖకు సంబంధించినది. పిల్లల అడ్మిషన్లకు సంబంధించిన జవాబును ఇవ్వమని కోరుతున్నాను . యస్.సి. యస్ .టి.ల కొరకు వున్నటువంటి గురుకుల విద్యాలయాలు అందులో ఇప్పుడున్న పిల్లలకు సంబంధించిన రిజర్వేషన్లు యథావిధిగా వుంటాయా, లేదా తెలియజేయవల్సిందిగా కోరుతూ, అన్ని జిల్లాలలో యస్.సి. యస్.టి. లకు సంబంధించిన ప్రక్రియ రిజర్వేషన్ యదావిధిగా కొనసాగుతుందా తెలియజేయవలిసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ : Regarding admissions, వారియొక్క పర్సెంటేజిలు గతంలో ఏవిధంగా వున్నాయోఅవి యథావిధిగా కొనసాగిస్తామని తెలియజేస్తున్నాను.

ఉ. 10.50

**పంచాయతీ రాజ్ సంస్థలకు నిధుల విడుదల**

ప్రశ్న నెం. 75 (1058) ః

సర్వశ్రీ యలమంచలి. బాబూ రాజేంద్రప్రసాద్, అనుముల రేవంత్ రెడ్డి, పల్లె రఘునాథరెడ్డి ః

పంచాయతీరాజ్ శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా! ః

అ) 2004-05, 2005-06, 2006-07, 2007-08 సంవత్సరములలో గ్రామ పంచాయతీలు, మండలపరిషత్తులు, జిల్లా పరిషత్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 11వ ఆర్థిక సంఘం రాష్ట్ర ఆర్థిక సంఘముల క్రింద క్రమానుసారంగా కేటాయించిన నిధుల పరిమాణం ఎంత ;

ఆ) ఆవిధంగా కేటాయించిన నిధుల నుండి సంవత్సర వారీగా విడుదల చేసిన నిధుల పరిమాణం ఎంత,

ఇ) ఆవిధంగా పంచాయతీ రాజ్ సంస్థలకు విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకానికీ, విద్యుత్ బకాయిలు చెల్లించడానికీ, మళ్ళించిన విషయం వాస్తవమేనా ?

పంచాయతీరాజ్ శాఖా మంత్రి (శ్రీ జె.సి. దివాకర రెడ్డి) ః

అ) 2004-05 నుండి, 2007-08 సంవత్సరాల వరకూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం 11వ ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం క్రింద పంచాయతీ రాజ్ సంస్థలకు కేటాయించిన నిధుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

రూ. కోట్లలో

| వరుస సంఖ్య | పథకం | కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వం | 2004-05 | 2005-06 | 2006-07 | 2007-08 |
|---|---|---|---|---|---|---|
| 1. | 11వ ఆర్థిక సంఘం | కేంద్ర ప్రభుత్వం | 152.05 | - | - | - |
| 2. | రాష్ట్ర ఆర్థిక సంఘం | రాష్ట్ర ప్రభుత్వం | 200.00 | 200.00 | 200.00 | 200.00 |

రూ. కోట్లలో

| వరుస సంఖ్య | పథకం | సంవత్సరం | పంచాయతీరాజ్ సంస్థలు | | | ఇతరములు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| | | | జిల్లా పరిషత్తులు | మండల పరిషత్తులు | గ్రామ పంచాయతీలు | | |
| 1. | 11వ ఆర్థిక సంఘం | 2004-05 | --- | --- | 238.84 | 41.18 సి.సి. ఛార్జీలు | 280.02 |
| 2. | రాష్ట్ర ఆర్థిక సంఘం | 2004-05 | 30.00 | 18.75 | 101.25 | -- | 150.00 |
| | | 2005-06 | 20.00 | 12.50 | 67.50 | 100.00 (సి.సి. ఛార్జీలు) | 200.00 |
| | | 2006-07 | 17.56 | 08.74 | 47.15 | 96.00 (టాయ్‌లెట్ల్ / ఐఎస్.ఎల్.లు | 169.45 |
| | | 2007-08 2008 జనవరి వరకు | 20.00 | 12.50 | 67.50 | 80.15 (సి.సి. ఛార్జీలు) | 180.15 |

ఇ) లేదండి.

శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, మంత్రి గారిచ్చిన సమాధానంలో 12వ ఫైనాన్సు కమిషను 2004-05 కి మాత్రమే ఇచ్చారు. తర్వాత కేంద్ర ప్రభుత్వం దాని పేరు 12th Finance Commission గా మార్చి ఇచ్చిన వివరాలు ఇవ్వలేదు. దయచేసి 12th Finance Commission వివరాలు కూడా ఇవ్వాలని కోరుతున్నాను.

అలాగే మంత్రి గారు ప్రతి సంవత్సరం రూ.200 కోట్లు 2004 నుంచి 2007 వరకూ విడుదల చేశామని చెప్పారు. మొదటి ప్రశ్నలో రూ.200 కోట్లు విడుదల చేశామన్నారు. రెండవ ప్రశ్నకు జవాబుగా అది విడుదల చేయలేదని వారే జవాబు చెప్పడం జరిగింది. మొత్తం 3 సంవత్సరాలు. 2004-05 సంవత్సరంలో రూ.50 కోట్లు ఆపివేశారు. అలాగే 2006-07 లో రూ.29.75 కోట్లు ఆపివేశారు. 2007-08 లో రూ.19.85 కోట్లు ఆపివేశారు. నేను సూటిగా అడుగుతున్నాను, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల్ని, అలాగే స్టేట్ ఫైనాన్సు కమిషను ఇచ్చిన నిధుల్ని ఈ రకంగా సిసి ఛార్జీలు అనగా కరెంటు ఛార్జిలకు కట్టవచ్చా? అలాగే ఈ ఐఎస్ఎల్ ఇందిరమ్మ పథకానికి డైవర్టు చేయవచ్చా? ఈ విధంగా డైవర్టు చేసిన సిసి ఛార్జీలు, ఐఎస్ల్ వి సుమారు రూ. 400 కోట్లు కనిపిస్తోంది. పంచాయతీలకు రూ.1000 కోట్లు ఇచ్చామని ఫిగర్ పెద్దగా చూపిస్తున్నారు. కాని దానిలో సుమారు రూ.425 కోట్లు డైవర్టు చేయడం జరిగింది. ఇది న్యాయమా?

అలాగే మూడవ ప్రశ్నకు సమాధానం లేదండీ అని సింపుల్‌గా చెప్పారు. అధ్యక్షా, నేను ఈ కౌన్సిల్‌కి రాకముందు చూశాను, జనాంతికంగా (*) సరదాగా అనుకుంటూ వుంటారు. లేదండి, కాదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండీ అని. మన మంత్రులు అలా జవాబు చెబుతూ వుంటారు. ఎగతాళిగా అంటున్నారేమో అనుకున్నాం. కాని ఇక్కడకు వచ్చేసరికి స్పష్టంగా కనిపిస్తోంది. చూడండి, నేను వేసిన ప్రశ్న, పంచాయతీ సంస్థలకు ఆ విధంగా విడుదల చేసిన నిధులు ఇందిరమ్మ పథకానికి విద్యుత్ బకాయిలు మాఫీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మళ్లించిన విషయం వాస్తవమా అని అడిగాను. ఆ ప్రశ్నకు లేదండీ అని చెప్పారు. కాని రెండవ ప్రశ్నలో అయినట్లు చెప్పారండి. విద్యుత్ ఛార్జీలకు ఇందిరమ్మ పథకానికి ఐఎస్ఎల్‌కి డైవర్టు చేశారని చెబుతున్నారు.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రశ్న అడిగితే ప్రభుత్వం తరపున మంత్రులు జవాబు చెబుతారు. జవాబులో లేకపోతే లేదండీ అని చెప్పకుండా అవునండీ అని చెబుతారా? ఆన్సర్సు కూడా సభ్యులు రాసిచ్చినట్లు చదువుతారా? (*) చెప్పినట్లు సమాధానం చెబుతున్నారని ఆయన అన్నది విత్‌డ్రా చేసుకోవాలి అధ్యక్షా. లేదా మీరు ఎక్స్‌పంజ్ చేయాలి. హౌసులో సభ్యులు ఏదైనా సబ్జెక్టు వరకూ అడిగితే వాటికి సమాధానాలు చెబుతాం అధ్యక్షా. అంతే కాని, మంత్రులను, సభ్యులను ఏదో మైకు వచ్చింది కదా అని, అతి తెలివిగా ఇన్‌సల్టు చేయడానికి ప్రయత్నిస్తే అది మంచి పద్ధతి కాదు. సభ్యులు మంచిగా మర్యాదగా మాట్లాడితే ఆన్సర్ చెబుతాము. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సభ్యత కాదు. సబ్జెక్టు వరకూ మాట్లాడమనండి. ఆయనను విత్‌డ్రా చేసుకోమనండి.

మిస్టర్ ఛైర్మన్ : రాజేంద్ర ప్రసాద్ గారూ, మీరు క్వశ్చన్ వేశారు. సప్లిమెంటరీ అడిగేరు. అడుగుతూనే ఉన్నారు. దానికి అనవసరమైన పదం వాడి, you are provoking other side. Without provocation యాక్షను లేకుండానే రియాక్షను ఉంది మీ దగ్గర. It is very bad. You have to correct yourself. I am telling in your interest. నువు క్వశ్చను వేశావు బాగుంది. అనవసరంగా ఎందుకు ప్రొవోక్ చేస్తావు? అక్కడున్న మినిస్టర్లు ఎంత బాధ పడ్డారు దానికి? హౌసులో అందరూ బాధ పడ్డారు.

((*) అన్న పదం విత్‌డ్రా చేసుకోవాలని ట్రెజరీ బెంచీల నుంచి సభ్యులు కోరారు.)

(*) will not go on record. I have given enough advice. He has realised more than that.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, ఈ పంచాయతీరాజ్ శాఖ రాష్ట్రంలో చాలా పెద్ద శాఖ. మంత్రి గారి వద్ద సమాచారం వుందో లేదో గాని, క్వశ్చన్ అడుగుతాను. స్టేట్ ఫైనాన్స్ నిధులు రూ.100 కోట్లు ఇందిరమ్మ పథకానికి, మరో రూ.100 కోట్లు కరెంటు బకాయిలకు ఇచ్చారధ్యక్షా. 12వ ఫైనాన్సు నిధుల్లో రూ. 88 కోట్లు ఇందిరమ్మ పథకానికి ఇచ్చారు. రూ.107 కోట్లు ఆపరేషన్ డెంగ్యూకి ఇచ్చారు.

---

(*) Expunged as ordered by the Chair.

ఉ. 11.00

టోటల్ శ్యానిటేషన్ పథకాలు కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న వాటి గురించి మన రాజేంద్రప్రసాద్ గారు చెప్పారు. రూ. 800 కోట్లు మళ్లించారు. ఇది నిజమా, కాదా చెప్పాలి. ముఖ్యమంత్రి గారు, పంచాయితీరాజ్ శాఖ మంత్రి గారు ఎప్పుడు మాట్లాడినా, స్థానిక సంస్థలకు నిధులు ఇస్తామని అంటున్నారు. కేరళ గవర్నమెంట్ రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో 47% స్థానిక సంస్థలకు నిధులు ఇస్తుంది.

(అంతరాయం)

ఈ ప్రభుత్వం స్థానిక సంస్థలకు అధికారాలు ఇస్తామని చెపుతూ కేవలం 12 శాతాన్ని మాత్రమే ఇస్తున్నది. దీన్ని పెంచే అవకాశం ఉందా.

(అంతరాయం)

మూడవ ఎస్.ఎఫ్.సి. రిపోర్టు ఎప్పుడు ఇస్తారు. దాన్ని ఎప్పటి లోపు అమలులోకి తెస్తారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుండి ఎంత నిధులు వస్తున్నాయి.

శ్రీ సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, గత సమావేశాల్లో గౌరవనీయ సబితా ఇంద్రారెడ్డి గారు సమాధానం చెపుతూ, వివిధ శాఖల నుండి సీనరేజ్ క్రింద రూ. 600కోట్లు పంచాయితీ శాఖకు జమ చేయడం జరిగిందని చెప్పారు. సభలో ఉన్న దివాకరరెడ్డి గారు ఆ సొమ్ము రాలేదని అంటున్నారు. ఇప్పటికైనా ఆ డబ్బు వచ్చిందా, రాలేదా. ఇప్పుడు ఇద్దరు మంత్రులు సభలో ఉన్నారు కాబట్టి చెప్పాలని కోరుతున్నాను.

విద్యుత్ బిల్స్ చెల్లించకపోతే, మీ పైన ఎందుకు చర్య తీసుకోరాదని మేజర్ గ్రామ పంచాయితీలకు అధికారులు నోటీసులు ఇస్తున్నారు. దీనితో సర్పంచ్ పదవులు పోతాయని ఆందోళన కలుగుతోంది. ఆ విధంగా నోటీసులు ఎందుకివ్వాల్సి వస్తోంది. సర్పంచ్‌లకు, గ్రామ పంచాయితీ అధికారులకు జాయింట్ చెక్ పవర్ పెట్టాలని, ఎందుకంటే విద్యుత్ ఛార్జీలు వసూలు చేయడానికి అనువుగా ఉండాలంటే జాయింట్ చెక్ పవర్ ఉండాలన్న విషయమ్మై ఒక చర్చ జరిగినట్లు తెలిసింది. ఈ విషయాలు మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి : అధ్యక్షా, 12వ ఆర్థిక సంఘంలో రూ.317కోట్లు ప్రతి సంవత్సరం ఇవ్వాల్సి ఉంది. డైవర్షన్ గురించి వారు చెప్పారు. డైవర్షన్ అన్నది ఉత్పన్నం కాదు. ప్రాథమికంగా, పంచాయితీ వారు ఎలక్ట్రిసిటీ, శ్యానిటేషన్, వాటర్ సప్లై వంటి వాటి విషయమ్మై బాధ్యత తీసుకోవాలి. కానీ వారు ఆ బాధ్యతను కొంత విస్మరించారు కాబట్టి ... దానికి తోడు మేము ఇందిరమ్మ పథకానికి డైవర్ట్ చేశామని ఎక్కడా లేదు. కొన్ని గ్రామ పంచాయితీలకు ఈ డబ్బు వినియోగించిన మాట వాస్తవం. అయితే, మేమేమి చేయలేదు. హై కోర్టు ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. ప్రభుత్వాన్ని హై కోర్టు ఆదేశించింది కాబట్టే స్కూల్స్‌లోనూ, అక్కడ ఉన్న ల్యావెటరీలకు, వాటర్ సప్లై స్కీమ్ వంటివి తీసుకొని చేయమని చెప్పినందువల్లే మేము చేశామే తప్ప మరొకటి కాదు. ఇందిరమ్మ పథకం అంటే ఏమిటి? శ్యాచురేషన్ హౌసింగ్ స్కీమ్. హౌసింగ్ కోసం మేము ఎక్కడా ఒక్క పైసా వాడలేదు. మేము వాడి ఉంటే... మీరు ఇందిరమ్మ స్కీమ్ నిమిత్తం వాడారంటే అర్థం ఉంటుంది. కేవలం ఇది ఒక అపోహ, ఏదో క్రిటిసిజం చెయ్యాలన్న ఉద్దేశ్యంతో చేయడం తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. అక్కడ కట్టే ఇళ్లకు, ల్యావెటరీలకు ఈ డబ్బు వాడారు. అక్కడ ఇస్తున్న డ్రింకింగ్ వాటర్ గురించి వాడ లేదు. ఇది

కేవలం హై కోర్టు ఆదేశానుసారం, ఆ స్కూల్స్‌కి వాడడం జరిగిందని తెలియజేస్తున్నాను. అధికారాల గురించి రేపు మరో ప్రశ్న రాబోతోంది. అప్పుడు మాట్లాడుకొందాం. చర్చకు వచ్చినప్పుడు మాట్లాడు కొందాము. రఘురామిరెడ్డి తొందరెందుకు. తట్టుకోలేకపోతున్నావు. మహానుభావులారా, ఇవన్నీ చెప్పా లంటే చాలా ఉన్నాయి. ఎలక్ట్రిసిటీ ఛార్జీల గురించి చేశాము కదా. మీరు క్వశ్చన్ వేసినప్పుడు ఒక్క నిమిషం ఆలోచించాలి. కమ్యూనిస్టులు, బి.జె.పి. వారు ప్రశ్నలు అడిగితే అర్ధంచేసుకోవచుచ. వారు అధికారంలో లేరు. వారు ఏ పాపము, పుణ్యమూ చేయలేదు. కాబట్టి వారేమైనా అడిగితే సమాధానం చెప్పాల్సిన అవసరం ఈ రాష్ట్రంలో ఉంది. ఇక్కడ తొమ్మిది సంవత్సరాలు ఏకబిగువున పరిపాలన చేసిన వారు, జడ్‌పిటిసి, ఎమ్‌పిటిసిలకు ఇచ్చిన సాలరీలు మీరు డైవర్ట్ చేసి ఎలక్ట్రిసిటి బిల్స్ కాట్టలేదా? మీరు ఇలా నేడు మాట్లాడుతుంటే ఎట్లా.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, హై కోర్టు వారి ఆదేశాల ప్రకారం, 12వ ఆర్థిక కమీషన్ అమౌంట్‌ని కొన్ని పంచాయితీలవి ఇందిరమ్మ పథకానికి మళ్లించారు. కరెంటు బిల్స్ కట్టాలన్న విధానం వల్ల గ్రామాలు అంధకారమైపోయే పరిస్థితి ఉంది. ఆ విధంగా జరుగకుండా ఉండడానికి దీనిని విత్‌డ్రా చేసుకొనే విధంగా, కరెంటు పోయిన చోట దానిని రెస్టోర్ చేసే విధంగా, ఆ భారం వారిపై మోపకుండా ఉండే విధంగా మీరు చర్యలు తీసుకొంటారా.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి : అధ్యక్షా, అపోజిషన్ లీడర్ అడిగినట్లు , మైనర్ పంచాయితీలు విద్యుత్ ఛార్జీలు సక్రమంగా పే చేయడం లేదన్న ఉద్దేశ్యంతో మేము ఇక్కడ నుండి కట్టడం జరిగింది. నిన్ననే మేజర్ పంచాయతీల వారు కూడా నా దగ్గరకు వచ్చారు. వారు కూడా అదే విధంగా కట్టాలని చెప్పారు. దానిని పరిశీలిస్తాను.

ము.11.10

## గ్రామీణాభివృద్ధి సెస్సు ఎగవేత

Q. No. 76 (745)
Sri B. Kamalaker Rao

Will the Minister for Commercial Taxes be pleased to state:

a) Whether it is a fact that Vigilance and Enforcement Department has found that the rice millers in the State are evading Rural Development Cess to the extent of crores of rupees.

b) If so, the District wise details thereof; and

c) Whether the Vigilance Report will be placed before the House?

Hon'ble Minister for Commercial Taxes (Sri K.Ramakrishna)

a) Yes, Sir

b) i) Karimnagar District – R.D. Cess : Rs. 366.60 lakhs
ii) Wanrgal & Khammam Districts : R.D. Cess Rs. 158.97 lakhs

c) The Government examined the Vigilance Report and initiated action.

SRI B. KAMALAKAR RAO: Mr. Chairman, Sir, through you, I would like to know from the Hon'ble Minister as to whether the Vigilance Report would be placed on the Table of the august House to ensure the Hon'ble Members to discuss at length. According to the available information from various sources, a lot of financial irregularities have taken-place. Further, funds released by the Food Corporation of India Ltd. (FCI) to the Mills concerned towards Rural Development Cess are not being deposited in time. Therefore, I request the Government kindly to issue necessary White Paper on this issue.

(Interruptions)

శ్రీ టి.జి.వి.కృష్ణా రెడ్డి : అధ్యక్షా, ప్రశ్న ఒక్క కరీంనగర్ జిల్లాకు చెందిందే కాకుండా రాష్ట్రం అంతటా కూడా రైస్ మిల్లర్సు ద్వారా కలెక్టు చేసినటువంటి సెస్సు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వాళ్లు తిరిగి రైస్ మిల్లర్స్‌కు చెల్లించారు కాబట్టి , అలా చెల్లించేటువంటి సెస్సు కమర్షియల్ టాక్స్ ఆఫీసు వారు ఏ కారణాల చేత వసూలు చేయడం లేదు. అదేకాకుండా కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ ఆఫ్ ఇండియా వారు కమర్షియల్ టాక్సు ఆఫీసు వారు అక్కడ సరిగా చేయడం లేదని నివేదిక కూడా ఇచ్చారు. విజెలెన్సు వారు కూడా ఇచ్చారు. కాబట్టి ఆ వివరాలు జిల్లాల వారీగా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ప్రశ్న వేయని వారు కూడా అడుగుతున్నారు. క్వశ్చన్ వేయని వారు 4 ప్రశ్నలు అడుగుతున్నారు. ఏమిటండీ ఇది. Otherwise, shall I say that "all the questions are deemed to have been answered" Accountability and seriousness must be there on the part of the Executive.

శ్రీ కొణతల రామకృష్ణ : అధ్యక్షా, ఈ రిపోర్టు విజెలెన్సు ఎన్‌ఫోర్సుమెంటు డిపార్టుమెంటు వారు 2001 నవంబర్ 13 వ తేదీన ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ఆ రిపోర్టు 2004 లో సంబంధిత డిపార్టుమెంటుకు పంపించి తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించడం జరిగింది. ఆ ఆదేశాల మేరకు వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలలో ఏవైతే ఆ రిపోర్టులో ప్రముఖంగా మెన్షన్ చేశారో వాటి మీద చర్యలు తీసుకోమని చెప్పడం జరిగిందో, ఆ రిపోర్టులో ముఖ్యంగా 5 లేక 6 అంశాల మీద రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఆర్‌డి సెస్సు ఎవేజన్ ఒకటి, అంతేకాకుండా ఈ డిఫెరెన్షియల్ అమౌంటు మీద ఆర్‌డి సెస్సు వసూలు చేయడంలేదు డిపార్టుమెంటు అన్నది ఒకపాయింటు. ఇది విదేశాలకు ఎగుమతి చేసినప్పుడు వాటి మీద టాక్స్ వసూలు చేయడంలేదని, తర్వాత ఎస్సెస్‌మెంట్ చేసేప్పుడు యూనిఫార్మిటీగా మెయిన్టెయిన్ చేయకుండా ఒకొక్క రీజన్‌లోఒకొక్క విధంగా టాక్సు ఎసెస్‌మెంట్ చేస్తున్నారని వారు ఫైండింగ్సులో ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా డిడక్షన్ సెట్ సోర్సుకు వెళ్లినప్పుడు అది సక్రమంగా జరగడం లేదన్నది ఒకటి. ఈ బుక్సు ఎస్సెస్‌మెంట్ చేసేప్పుడు క్రాస్ వెరిఫికేషన్ చేయాలని వారి ఫైండింగ్సులో ఇచ్చారు. ఇది చాలా ముఖ్యమైనటువంటి విజిలెన్సు అండ్ ఎనోఫోర్సుమెంటు ఫైండింగ్సు అధ్యక్షా. వారి ఫైండింగ్సు అన్నీ కూడా 2000-01 లోపల, ఈ చట్టం 1996 లో వచ్చింది అధ్యక్షా. 2000-01లో జరిగిన అక్రమాలన్నింటికి కలిపి రిపోర్టు ఇవ్వడం జరిగింది. దీని మీద ఉదాహరణకు కరీంనగర్‌లో రూ. 3

కోట్ల 66 లక్షలు అయితే , సుమారుగా రూ. 2కోట్ల 96 లక్షలు వసూలు చేయడం జరిగింది. ఇంకో 70 లక్షల రూపాయలు వసూలు చేయడానికి అప్పటికి అక్కడ 2004 లో రిపోర్టు గవర్నమెంటు నుంచి డిపార్టుమెంటు నుంచి వెళ్లే సరికి ఫరమ్సు అన్నీ కూడా లేకుండా క్లోజ్ అయిపోయి ఉన్నాయి.

అదే విధంగా, ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు సంబంధించి రూ. 3 కోట్ల 66 లక్షలు డిమాండు ఒకటి ఉంది. వారు రూ. కోటీ 59 లక్షలు ఇస్తే , వాస్తవానికి వెరిఫై చేస్తే రూ. 3 కోట్ల 72 లక్షలు వస్తే, అందులో రూ. 3 కోట్ల23 లక్షలు వసూలు చేయడం జరిగింది. అక్కడ ఇంకా రూ. 49 లక్షలు రావాలి. ఇది కాకుండా రాష్ట్రంలో ఇతర భాగాలలో సుమారుగా 85 రైసు మిల్సుకు సంబంధించి రూ. 2 కోట్ల 87 లక్షలు కలెక్టు చేయాలని వారు రిపోర్టు ఇచ్చారు. వాస్తవానికి ఆ డిమాండు చెల్లించవలసిన అవసరం లేదు . ఎందుకంటే అప్పట్లో యాక్చ్యువల్ పర్చేజ్ మీద , ఎమ్ఎస్పి కి డిఫరెన్షియల్ రేటు మీద ఆ డిమాండు రెయిజ్ చేయడం జరిగింది. సబ్సిక్వెంటుగా ప్రభుత్వం ఎమ్ఎస్పి మీద టాక్సు వేయాలిని తప్పితే, యాక్చ్యువల్ పర్చేజ్మీద టాక్సు వేయవలసిన అవసరం లేదని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ ఆదేశాల మేరకు ఆ డిఫరెన్షియల్ అమౌంటు మీద టాక్సు కలెక్టు చేయాల్సిన అవసరం లేదని డిపార్టుమెంటు నివేదిక కూడా ఇవ్వడం జరిగింది. కమలాకర్ గారు అడిగినట్లు ఇప్పుడు ఏ చర్యలు తీసుకోవాలన్నా , ఎక్స్పోర్ట్సుకు టాక్సు లేదన్నది గవర్నమెంటు నిర్ణయం తీసుకుని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. 1998 లో దీని గురించి మెమో ఇవ్వడం జరిగింది. 2006 లో జీవో ఇచ్చారు. అందువల్ల ఎక్స్పోర్ట్సుకు సంబంధించి ఆర్డి సెస్సు రాదు అధ్యక్షా.

లోకల్ మరియు ఇంటర్ స్టేట్సుకు సంబంధించినంతవరకూ ముందర ఏదైతే వారు ఆర్డి సెస్సు కడతారో దానిని తర్వాత రీఎంబర్సు చేసి, వారికి సబ్సిడైజ్ చేసి గవర్నమెంటు తిరిగి వెనుకకు ఇచ్చేయాలని నిర్ణయం కూడా తీసుకుంది. సంబంధించిన ఆదేశాలు 1997ల్పో ఇవ్వడం జరిగింది. ఈ విధంగా లోకల్ సేల్సు, ఇంటర్ స్టేట్ సేల్సుకు ఆర్డి సెస్సు పేరుకు బుక్ అడ్జస్టుమెంటు మనం కలెక్టు చేసి , తర్వాత తిరిగి ఇవ్వాలి తప్ప దీని మూలంగా మనకు టాక్సు రాదు. అల్టిమేట్గా రెవిన్యూ ఇంప్లికేషన్ ఏమీ ఉండదు.

అంతేగాకుండా, 2001-02 నుంచీ ఈ సిస్టమ్ను మార్చి ట్రేడర్సు, మిల్లర్సు కాకుండా నేరుగా ఎమ్సిఐ నుంచి ఆర్డి సెస్సు గవర్నమెంటుకు కట్టే విధంగా ప్రొవిజన్సు మార్చడం జరిగింది. అందువల్ల బుక్స్ వెరిఫికేషన్ ట్రేడర్సు గాని, మిల్లర్సు వద్ద గాని వెరిఫై చేయవలసిన అవసరం లేదు. ఎఫ్.సి. ఐ వారు ఇచ్చినటువంటి అకౌంట్సు ప్రకారం , డైరెక్టుగా ఆర్డి సెస్సు ప్రొపర్గా కలెక్టు అవుతుంది. లెవీ టాక్సు, ఆర్డి సెస్సు విషయంలో సివిల్ సప్లైస్ నుంచి రూ. 45 కోట్లు రావలసి ఉంది. అది కూడా వారికి సంబంధించిన రిటర్న్సు , ఈ ఆర్డి సెస్సు రూరల్ డెవెలప్మెంటుకు ఖర్చు పెడుతున్నారా లేదా అన్నది ఈ కొర్రేస్లో దాగిపోయింది. వాటి గురించి కూడా పరిశీలన చేస్తున్నాము. త్వరలోనే ఎఫ్సిఐతో పర్స్యూ చేసి ఆ అమౌంటు కూడా కలెక్టు చేయడానికి కావలసిన ఏర్పాట్లు తీసుకోవడం జరిగింది. అందువల్ల , ఈ విజిలెన్సు రిపోర్టుకు సంబంధించినంత వరకూ ఇప్పుడు ల్యాప్స్ అయిపోయినాయి కాబట్టి , విధానం మారింది కాబట్టి , వారు అడిగిన విధంగా

రిపోర్టు స్పెసిఫిక్‌గా వారు ఏదైనా కావాలంటే ఆ ఇన్ఫర్మేషన్ వారికి ఇవ్వడం జరుగుతుంది. సభ ముందు రిపోర్టు పెట్టవలసిన అవసరం నాకు కనిపించడం లేదు. Further, I would like to inform that the Rural Development Cess will be paid only to the Government. There is a lengthy procedure according to which concerned records with the Millers have to be verified by the auditors. Towards taxes and the Rural Development Cess is being collected from the Food Corporation of India well within the time.

**సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు స్వంత భవనాలు**

ప్రశ్న. 77 (999) :

సర్వశ్రీ చుక్కా రామయ్య, కె. నాగేశ్వర్, దాచూరి రామిరెడ్డి :

గౌరవనీయ సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారు ఈ కింది విషయాలు తెలియ జేస్తారా?

అ) సాంఘిక సంక్షేమ హాస్టల్సు అనినంటికీ స్వంత భవనాలను నిర్మించాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా? వాటిని ఇదునీకరించడం జరుగుతుందా?

ఆ) స్వంత భవనాలలో నడుపుతున్న సాంఘీక సంక్షేమ హస్టళ్ల సంఖ్య ఎంత? అద్దె భవనాలలో నడుస్తున్న వాటి సంఖ్య ఎంత?

ఇ) సదరు భవనాల మరమ్మత్తు కొరకు కేటాయిస్తున్న నిధు పరిమాణం ఎంత?

ఈ) ఖాళీగా వున్న వార్డెను పదవుల సంఖ్య ఎంత?

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి ( శ్రీ పిల్లి సుభాసు చంద్ర బోసు)

అ) అవునండీ.

ఆ) సొంత భవనాలలో నడుస్తున్న సాంఘిక సంక్షేమ హాస్టల్సు సంఖ్య 1553. ప్రైవేటు భవనాలలో నడుస్తున్న హాస్టల్సు సంఖ్య 803. మొత్తం 2,356.

ఇ) నాన్‌ప్లాన్ గ్రాంటు కింద ఫర్ రిపేర్సు ఈసంవత్సరం ఎలొకేట్ చేసింది రూ. 20 కోట్లు. 12 ఫైనాన్సు గ్రాంటు కింద రూ. 1 కోటీ 50 లక్షలు . మొత్తం రూ. 21 కోటి 50 లక్షలు.

ఈ) 297 వార్డెను పదవులు ఖాళీగా ఉన్నాయి.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ఎన్ని బాలికా హాస్టల్సులో మగవారు వార్డెన్సుగా ఉన్నారు. ఆడవారు వార్డెన్సుగా లేకపోవడం వల్ల ఏమైనా ఇబ్బందులు జరుగుతున్నాయా? ఈ లోపాలను తొలగించడానికి వచ్చే రిక్రూటమెంట్స్‌లో కూడా ఏమైనా చర్యలు తీసుకోబోతున్నారా?

ఉ.11.20

డా.కె.నాగేశ్వర్ : అధ్యక్షా, ఆధునికీకరిస్తున్నారా అంటే మంత్రిగారు అవును అన్నారు. దయచేసి, బిల్డింగులు అధునికీకరించడానికి తీసుకుంటున్న చర్యలు వివరించమని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, ఈ సంవత్సరం బిల్డింగ్స్ రెన్యువేట్ చేయడానికి దాదాపుగా రూ.32 కోట్ల 55 లక్షలు వెచ్చించడం జరుగుతుంది. అంతేకాకుండా, గౌరవ ముఖ్యమంత్రిగారు రేపు మార్చి ఒకటి, రెండు తారీకులలో, అందరు ప్రజాప్రతినిధులను గౌరవ శాసన సభ్యులను, గౌరవ శాసన మండలి సభ్యులను కూడా. వారివారి నియోజక వర్గాలలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్స్ అన్నీ కూడా, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలు గాని, ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ వసతి గృహాలు గాని, సోషల్ వెల్ఫేర్ సంక్షేమ వసతి గృహాలు గాని, మైనారిటీకి సబంధించినవి కూడా మొత్తం అన్నింటినీ పరిశీలన చేసి. కావలసిన సౌకర్యాలన్ని కూడా పూర్తి స్థాయిలో ఈ సంవత్సరం రెన్యువేట్ చేయాలని, మరలా అకడెమిక్ ఇయర్ స్టార్టింగ్ రోజుకి, మొత్తం అన్నీ వసతి గృహాలన్ని కూడా, మొత్తం పూర్తిగా, ఏవిధమైన ఇబ్బందులు లేకుండా 1:10 నిష్పత్తిలో ట్వాయిలెట్స్ ప్రొవైడ్ చేయడం. డోర్స్ అండ్ విండోస్‌కి అన్నింటికీ కూడా మస్కిటో నెట్స్. అదేవిధంగా, ఎలక్ట్రిసిటీ, డ్రికింగ్ వాటర్ సప్లయి చేయడంలో గాని, పూర్తి స్థాయిలో సంక్షేమ వసతి గృహాలన్నీ కూడా అధినికీకరించమని ముఖ్యమంత్రిగారు ఆదేశాలిచ్చారు.

గతములో ఎప్పుడు కూడా మరి ఒక్కసారే ఇంత పెద్దమొత్తంలో మొత్తం అంతా రెన్యువేషన్ చేసే విధానం ఇంతవరకు లేదు. కేవలం వారికి సంక్షేమ వసతి గృహాల మీద ఉన్న ప్రత్యేకమైన అభిమానంతో, ఎంత ఖర్చు అయినా వెనుకాడకుండా, పూర్తి స్థాయిలో అధునికీకరిస్తున్నామనే విషయాన్ని గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను. అదేవిధంగా, పెద్దలు శ్రీ చుక్కా రామయ్య గారు చెప్పినట్లుగా 297కి ఈ సంవత్సరం 200ల వేకెన్సీలు ఫిలప్ చేయమని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. తప్పకుండా, మరి బాలికల హాస్టల్స్‌లో లేడీస్‌ని హెచ్.ఓ.డిస్‌గాను (మేట్రిన్స్‌గాను), ఏవిధంగా కూడా డీవియేట్ కాకుండా తగు చర్యలు తీసుకుంటాము. ఈ సంక్షేమ వసతి గృహాలలో విద్యాభివృద్ధిని పెంచడానికి గాని, లేదా వారికి ఆహార సరఫరాలోగాని, మంచి ఎమినిటీస్ ప్రొవైడ్ చేయడంలో గాని, ఈ ప్రభుత్వం ఒక కమిట్‌మెంట్‌తో చేస్తున్నదీ అనే విషయాన్ని దయచేసి గౌరవ సభ్యులందరూ కూడా అర్థం చేసుకోవలసినదిగా తమ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.కె.నాగేశ్వర్: టాయిలెట్ సదుపాయం కల్పించడం అధునికీకరణ అవుతుందా అధ్యక్షా?

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: వీటితోబాటుగా రిపేర్స్ కూడా మొత్తం అంతా పూర్తి స్థాయిలో చేస్తున్నాం.

డా.కె.నాగేశ్వర్: అది అధునికీకరణ కాదు అధ్యక్షా, అధునికీకరణ అంటే మీరు లైబ్రరీ ఫెసిలిటీస్ క్రియేట్ చేస్తున్నారా? కంపూటర్స్ పెడుతున్నారా? అది ఆధునికీకరణ అంటే .

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: అది కూడా అధునీకీకరణే సార్, ఉన్న దాన్ని అంతా కూడా పూర్తిగా రెన్యువేట్ చేస్తున్నాం సార్. That is also part and partial modernization. కాదని అంటారేమిటీ, Renovation is also part and part of modernization.

(అంతరాయం)

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారిని మీ స్టేట్‌మెంట్ చూసిన తరువాత ఒక ప్రశ్న వేస్తున్నాను. మీరు ఒకటి, రెండు తారీకులలో మమ్ములందిరినీ విజిట్ చేయమన్నారు, చేస్తాము. దయచేసి రేపు సాయంత్రం లోపల మాకు నియోజక వర్గాలలో హాస్టల్స్ జాబితా గనుక మాకు ఇస్తే, తప్పకుండా మేమందరం కూడా ప్రయత్నం చేస్తాం. 803 సంక్షేమ హాస్టల్ భవనాలు అద్దెలలో ఉన్నాయి అన్నారు. నాలుగు సంవత్సరాల నుంచి డబ్బు మంజూరుగాక ఆగిపోయినాయి. ఈ మార్చిలోపు పూర్తి చేయడానికి ఏంతో డబ్బు ఖర్చు పెడుతున్నామనేది కాదు. మీరు 803 హాస్టల్ బిల్డింగ్స్ క్రొత్తగా కట్టడానికి, ఏదైన డబ్బు కేటాయించారా? ఎంత కేటాయిస్తున్నారు?

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: అధ్యక్షా, ప్రయివేటు అద్దె భవనాలలో ఉన్నయి కూడా, ఒక ఫేజడ్ మేనర్‌లో మొత్తం అంతా కూడా మరి కన్‌స్ట్రక్షన్ చేయాలనే ఆలోచనలో ఉన్నాము. ఇప్పటికే, చాలావరకు కూడా మొదలుపెడుతున్నాము, ఇంకా కొన్నిచోట్ల సైట్ ప్రాబ్లం అవి ఉన్నాయి. ఫేజడ్ మేనర్‌లో మొత్తం అన్నీ కూడా ప్రభుత్వ భవనాలు కట్టించాలనే, నిర్మించాలనే ఆలోచనలోనే ప్రభుత్వం ఉంది.

శ్రీ యం.మాణిక్‌రావు: అధ్యక్షా, హాస్టల్ విషయంలో టీచర్లే, స్కూల్ విషయంలో టీచర్లే, అన్నింటికీ టీచర్లే అయితే, మీ అందరికీ నమస్కారం, ఇక్కడ కూడా మాకు కొంచెం సమయం ఇవ్వండి.

MR.CHAIRMAN: We have a discussion with them.

SRI M.MANIK RAO : Yes, you can have a discussion. Then call the meeting. యస్.సి, యస్.టి, బి.సి all the Hostels ఛైర్మన్లది మీటింగ్ పెట్టమని చెప్పండి సార్.

శ్రీ యం.వెంకట శివారెడ్డి: అధ్యక్షా, పొట్టపి బి.సి గర్ల్స్ హాస్టల్ బాలికలు హాస్టల్‌కి వెళ్లే మార్గంలో రివర్ దాటేటప్పుడు ముగ్గురు రివర్‌లో మునిగిపోవడం జరిగింది. అక్కడి నుంచి ఆ హాస్టల్‌ను షిఫ్ట్ చేసి నందలూరుకు మార్చమని అడిగాము. తిరిగి అక్కడికి పోతూవుంటే అదే ప్రాబ్లం వస్తుంది. కాబట్టి దాని మీద చర్యలు తీసుకొని దానిని మార్చేదానికి అవకాశం ఉన్నదా లేదా?

SRI PILLI SUBASH CHANDRA BOSE : This question pertains to renovation of hostel buildings Sir. వారు మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే, తప్పకుండా పరిశీలనచేసి తగు చర్యలు తీసుకుంటాము.

**భూపాలపల్లి బొగ్గుగనుల కార్మికులకు గృహనిర్మాణ పథకం**

Q.No. 78 (1099 )
SRI GANDRA VEKATA RAMANA REDDY

Will the Minister for Energy be pleased to State :

a) the number of labourers working in Bhupalpalli Coal Mines;

b) Whether there is any proposal to construct houses for them; and

c) If so, the time by which it will be taken-up?

MINISTER FOR ENERGY ( SRI MOHD. ALI SHABEER) :

a) About 7500 labourers are working in Bhupalpalli Coal Minies.

b) & c) The Company has already provided 1859 quarters for the accommodation of its employees at Bhupalpalli and 1152 units are under construction which will be ready for occupation in a phased manner by December, 2008.

శ్రీ జి.వెంకట రమణా రెడ్డిః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు 7500 మంది కార్మికులు అక్కడ పని చేస్తున్నట్లుగా చెప్పడం జరిగింది. కాని అక్కడ ఉన్న క్వార్టర్ల సంఖ్య 1859 మాత్రమే ఇప్పుడు అక్కడ ఉండేటువంటి కార్మికులకు ఉన్నాయి. ఇంకా 1152 భవిష్యత్తులో కడతామని చెప్పారు. అయినప్పటికీ కూడా ఇంకా 4,489 మందికి క్వార్టర్లు కట్టించాల్సిన అవసరం ఉన్నది. ఎందుకంటే, ఈరోజు భూపాల్‌పల్లిలో ఉండేటువంటి కార్మికులు క్రొత్తగా 1987లో ప్రారంభమై, ఇప్పటికీ దాదాపు 21 సంవత్సరాలకు అయినా గాని, అక్కడ ఉండే కార్మికులకు సరిపోయినటువంటి గృహవసతిలేక అక్కడ చాలా ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా, డైరెక్ట్‌గా నేను మంత్రిగారిని 4,489 మందికి క్వార్టర్లు కట్టించే కార్యక్రమం ఎప్పటివరకు పూర్తి చేస్తారని అడుగుతున్నాను.

అంతేకాకుండా, అక్కడ భూపాల్‌పల్లిలో ఉండే మంచి నీటి సమస్య, అక్కడ ఫ్లోరైడ్ ఉండడం వల్ల కీళ్ల నొప్పులు, అదేవిధంగా కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. మంచినీటి కొరకు గోదావరి నుంచి మంచి నీరు త్రాగించే అవకాశం కార్మికులకు ఏమైనా చేస్తుందా అని అడుగుతున్నాను. అదేవిధంగా, సింగరేణి కార్మికులలో పని చేస్తున్న కార్మికుల వల్ల, సంగరేణి యాజమాన్యం లాభాలతో నడుస్తున్నట్లుగా మేము విన్నాము. వారికి ఎంత మొత్తంలో బోనస్ ఇవ్వబోతున్నారని మీ ద్వారా అడుగుతున్నాను. అదేవిధంగా, 2004 నుంచి ఇప్పటివరకు పెద్దమొత్తంలో ప్రొడక్షన్ ఎక్కువగా పెరిగింది. దానివల్ల కూడా సింగరేణికి లాభాలు వస్తున్నాయి కాబట్టి, అక్కడ ఉండే కార్మికుల యొక్క సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం గాని, సింగరేణి యాజమాన్యం ఏమి చర్యలు చేపడుతుంది. అదేవిధంగా, భూపాల్‌పల్లి పట్టణం క్రొత్తగా ఏర్పడింది కాబట్టి, సింగరేణి డబ్బులతో అక్కడ ఉండే గ్రామాల అభివృద్ధికి సింగరేణి కొంత డబ్బులిస్తది కాబట్టి, ఆ డబ్బులు మొత్తం సెజ్ ఇస్తది, ఎంత ఇస్తది, ఎంతమొత్తంలో ఇప్పటివరకు నిధులు విడుదల చేశారని తమ ద్వారా అడుగుతున్నాను, సమాధానం వస్తదని ఆసిస్తున్నాను.

ఉ.11.30

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు అక్కడ ఇంకా 400 క్వార్టర్స్ అవసరం ఉన్నాయి. 7,500 కి శార్టేజ్ ఉంది . ఇవి ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ఫేస్-2 2008 డిసెంబర్‌కు అసలు ఎప్పుడో పూర్తి కావాలి కానీ ఆ కంపెనీ కొంచెం సమయానికి ఇవ్వలేకపోయిన విషయం వాస్తవం కాని ఆ కంపెనీకి మళ్లీ ఒక అవకాశం ఇచ్చాము, వారికి డిసెంబర్ 2008 వరకు కంప్లీట్ చేస్తారు. ఇప్పుడు వర్కర్స్ పనిచేస్తున్న వాళ్లకు అందరికీ క్వార్టర్స్ లేని విషయం వాస్తవం . వారికి ఒక exemption ఇచ్చాము. ఇప్పుడు అదే కంపెనీలో వేరే చోట ఉన్న వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు అలాగే క్వార్టర్ కంటిన్యూ చెయ్యమని చెప్పాము, క్వార్టర్ వెకేట్ చేయకుండా వాళ్ల కుటుంబ సభ్యులకు అక్కడనే అకామడేషన్ ఇస్తాము.

అంతే కాకుండా, కొత్త స్కీం పెట్టి పర్మినెంట్‌గా వాళ్లకు ఇళ్లు కట్టే కార్యక్రమం చేపడుతున్నాం. దానికి ప్లాట్స్ మరియు లే అవుట్ కంప్లీట్ చేసి పర్ ప్లాట్ రూ.50,000/- ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడ డెవలప్ చేసి ఇస్తాము. బ్యాంకు వాళ్లతోని వాళ్లకు లోన్ ఇప్పిస్తే పర్మినెంట్‌గా వాళ్లు ఇళ్లు కట్టుకున్న తర్వాత రిటైర్ అయిన కూడ వాళ్లకు అదే కాలనీలో ఇళ్లు ఉండిపోతుంది. పెర్మినెంట్‌గా ఇచ్చే ఈ స్కీం మొదలు పెట్టినాము, మరి అలాగే గౌరవ సభ్యులు అడిగినారు 2003 నుంచి 2008 వరకు మీ ప్రొడక్షన్ ఎంత పెరిగిందని నిజంగా మేము సింగరేణి కార్మికులకు గాని యజమానులు గాని చాలా కష్టపడి ఈ నాలుగు, అయిదు సంవత్సరాలలో ప్రొడక్షన్ బాగా పెంచినారు. 2003-2004లో చూస్తే 33.8 మిలియన్ టన్స్ మన ఉత్పత్తి ఉంది. దాన్ని గ్రాడ్యువల్‌గా ఈరోజు 2007-2008 చూస్తే 40.5 మెట్రిక్ మిలియన్ టన్స్ మనం ఉత్పత్తి చేస్తున్నాం అంటే సుమారు 20% ఉత్పత్తి పెంచినాము, 6.7 మిలియన్ టన్స్ బొగ్గు ఉత్పత్తి పెంచిన ఘనత మన కార్మికులు లేబర్స్ కానీ మన యజమానులు ఇద్దరితో కష్టపడి ఎలాంటి స్ట్రైకులు లేకుండా దీన్ని డెవలప్ చేశారు, ఈ కంపెనీకి కూడా లాభాలు తీసుకువచ్చారు . దాన్ని బట్టి కేంద్ర ప్రభుత్వంలో కూడా కోల్ ఇండియా కూడా ఇవ్వకుండా మన సింగరేణి వారు కూడా వన్ టైంగా వాళ్లకి రావలసిన బోనసే గాని అన్నీ కూడా 350 crores వరకు వన్ టైం డబ్బులు ఇచ్చిన ఘనత కూడా మన సింగరేణి కంపెనీకి ఉందని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి:- అధ్యక్షా, మంచి నీటి సమస్యను గురించి ఒకటి అడిగాను, రెండవది ప్లాట్స్ ఇచ్చేటటువంటి విషయం కూడా అడిగాను .

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ :-అధ్యక్షా, అక్కడ వాటర్‌ను టెస్టింగ్ చేపిస్తే ఫ్లోరైడ్ లేదని తెలిపారు అధ్యక్షా. Anyhow గౌరవ సభ్యులు మా దృష్టికి తీసుకు వచ్చినారు మళ్లీ ఒకసారి వెరిఫికేషన్ చేసి water is compulsary అధ్యక్షా ఎక్కడ అవసరం పడితే అక్కడ వాటర్ తీసుకు వచ్చి ఆ ప్రాంత ప్రజలకు.......

(అంతరాయం)

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి:- గౌరవ మంత్రిగారు రెండు శాఖలకు వారు మంత్రి . ఈ భూపాలపల్లి ప్రక్కనే జెన్‌కో తోటి పవర్ జెనరేట్ అవుతున్నది, దానికి గోదావరి నుంచి పైపులైను ద్వారా వాటరు తీసుకు వస్తున్నారు . ఒక వేళ ప్రభుత్వం ఏమైనా మార్పులు చెప్తే ఆ గోదావరి నీటిని మంచినీటి కోసం ఇచ్చి సింగరేణి వాటర్‌ను భూపాలపల్లి తయారు చేసే జెన్‌కోకు వాడుకుంటే బాగుంటుంది . ఇది సవరణగా వారు ఏమైనా చేస్తారా అని అడుగుతున్నాను .

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:- తప్పనిసరిగా చేస్తాం అధ్యక్షా, బొగ్గు ప్రొడక్షన్ అయితేనే కరెంటు తయారైతుంది . కాబట్టి బొగ్గుకు కావలసిన వాటర్‌ను కూడా తప్పని సరిగా ఇప్పిస్తాము .

**ఉపాధి హామీ పథకంలో అవకతవకలు**

ప్రశ్న నెం . 79(1146)

సర్వశ్రీ అనుముల రేవంత్‌రెడ్డి, పల్లె రఘునాథరెడ్డి, నిమ్మకాయల చినరాజప్ప

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, ఆంధ్రప్రదేశ్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక గ్రూపుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

అ . జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా

ఆ . ఈ పథకం క్రింద ఖర్చు చేసిన మొత్తం ఎంత, అందులో దుర్వినియోగక అయిన మొత్తం ఎంత?

ఇ . ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గ్రామీణాభివృద్ధి, ఆంధ్రప్రదేశ్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక గ్రూపుల శాఖ మంత్రి (శ్రీ జి . చిన్నారెడ్డి)

అ . రాష్ట్రంలోని 19 జిల్లాలలోగల ప్రతి ఒక్క గ్రామ పంచాయతీలోనూ "ఎన్ఆర్ఇజిఎస్"ను అమలుచేయడమవుతున్నది . 46.45 లక్షల కుటుంబాల నుండి వచ్చిన లేబర్ డిమాండుకు అనుగుణంగా 5.30 లక్షల పనులను చేపట్టడమయింది . జనావాస స్థాయిలో "ఎన్ఆర్ఇజిఎస్" సామాజిక ఆడిట్‌ను చేపట్టడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వినూత్న విశిష్టతను కలిగి ఉన్నది . కార్మికులకు వేతనాలుగా చెల్లించడానికి ఉద్దేశించిన నిధుల దుర్వినియోగానికి సంబంధించిన కొన్ని సంఘటనలు సామాజిక ఆడిట్ సందర్భంగా వెల్లడయ్యాయి .

ఆ. "ఎన్ఆర్ఇజిఎస్"క్రింద ఇప్పటి వరకు రూ.2016 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమైనది . ఒకటవ దశకు సంబంధించిన పదమూడు జిల్లాలలోని 8,929 గ్రామ పంచాయతీలలో నిర్వహించిన సామాజిక ఆడిట్ సుమారు రూ.1.5 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు వెల్లడైనది . సామాజిక ఆడిట్ సందర్భంగా రూ.1.02 కోట్లు మొత్తాన్ని రికవరీ చేయడమైంది . మిగిలిన మొత్తాన్ని రికవరీ చేయడం జరుగుతుంది .

ఇ. దుర్వినియోగంలో ప్రమేయం కలిగి ఉన్న ఈ క్రింద పేర్కొన్న తప్పు చేసిన అధికారులపై ఇప్పటికే చర్య తీసుకోవడమైంది .

ఈ.

| క్షేత్ర అధికారులు | సంఖ్య | తీసుకున్న చర్య |
|---|---|---|
| 'ఎంపిడిఓ' లు ., (మండల పరిషత్తుల అభివృద్ధి అధికారి) | 11 | సస్పెండు చేసి, క్రమశిక్షణా చర్యను ప్రారంభించడమైనది . |
| 'ఎంపిఓ' లు ., (మండల ఇంజనీరింగ్ అధికారులు) | 43 | క్రమశిక్షణా చర్యను ప్రారంభించడమయింది . |
| ఎ.పి.ఓ.లు .,(అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్లు) | 9 | తొలగించడమయింది |
| టి . ఎ లు., (టెక్నికల్ అసిస్టెంట్లు) | 90 | తొలగించడమయింది |
| సి.ఓ.లు., (కంప్యూటర్ ఆపరేటర్లు) | 12 | తొలగించడమయింది |
| ఎఫ్.ఎ.లు .,(ఫీల్డ్ అసిస్టెంట్లు) | 900 | తొలగించడమయింది |
| పోస్టల్ సిబ్బంది | 213 | తప్పు చేసిన పోస్టల్ సిబ్బందిపై క్రమశిక్షణా చర్యను చేపట్టడం కోసం చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్‌కు సిఫార్సు చేయడమయింది . |
| మొత్తం | **1278** | |

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు ఎ)కి సమాధానంలో 19 జిల్లాలలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు . బి) సమాధానంకు వచ్చే సరికి 13 జిల్లాలలోనే సోషల్ ఆడిట్ జరిగిందని చెబుతున్నారు అధ్యక్షా . అంటే మిగతా ఆరు జిల్లాలలో సోషల్ ఆడిట్ జరిగిందా లేదా అనేది స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది .

రెండవ విషయాని వస్తే ఉపాధి హామీ ఆంధ్రప్రదేశ్‌లో నత్తనడక నడుస్తుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖనే ఒక సర్వేలో చెప్పింది . తర్వాత మంత్రిగారు ఈ చర్యలు తీసుకున్న వారి లిస్టు కొంత మందిదే ఇచ్చారు . మంత్రిగారు కొన్ని వాస్తవాలను సభ దృష్టికి తేకుండా కొంచెం పక్కదారి పట్టించినట్లుగా అనిపిస్తుంది అధ్యక్షా . మహబూబ్‌నగర్ జిల్లాలో కొడంగల్ కాన్‌స్టిట్యూయెన్సీలో దుర్వినియోగం చేసిన అధికారుల మీద సంబంధిత రాజకీయ నాయకుల మీద ఆ జిల్లాలో క్రిమినల్ కేసులు పెట్టడం జరిగింది . ఆ క్రిమినల్ కేసులలో అధికారులను అరెస్టు చేసి రిమాండుకు కూడా పంపారు అధ్యక్షా . రాజకీయ నాయకుల విషయానికి వచ్చే వరకు అధికార పార్టీకి సంబంధించిన కొంత మంది involve అయి వాళ్లను అరెస్టు చేయకుండా క్రిమినల్ కేసులు పెండింగు పెట్టించడం జరిగింది . ఆ విషయాలు ఒక్కటి కూడా మంత్రిగారు ఇక్కడ చెప్పలేదు అధ్యక్షా.

ఉ.11.40

యం .పి.డి.ఓ. లను కలెక్టరుగారు విధులనుండి నిధుల దుర్వినియోగం చేసిన విషయములో సస్పెండు చేశారు. కాని ప్రభుత్వంలోని కొందరు పెద్దలు ఆ యం .పి. డి.ఓ.లను మళ్లీ అదే స్థానంలో కలెక్టరు గారు సస్పెండ్ చేసినటువంటి స్థానంలో మళ్లీ రీఇన్‌స్టేట్ చేసిన విషయము మంత్రిగారు చెప్పడం లేదు. ఇంకా ఉపాధి హామీ పథకం ఎక్కడైతే ప్రారంబించబడిందో, అనంతపురం జిల్లా

బండ్లపల్లిలో, అక్కడ దాదాపుగా 513 మంది కార్డులకు అప్లై చేస్తే, అక్కడ 40 మందికే ఉపాథి హామి పథకం కార్డులు ఇచ్చారు. జాతీయ ఉపాథి హామి పథకాన్ని నిర్థిష్టంగా అమలు చేస్తున్నామంటున్నారు, కాని అలా జరుగడంలేదు. ఈ రాష్ట్రము మొత్తంలో అమలు చేస్తున్న విషయాలలో దాదాపుగా వంద రోజులు పని దినాలు ఎక్కడ కూడా కేటాయించలేదు. ఇప్పటి వరకు ఒకసారి పరిశీలిస్తే, 40 నుండి 50 రోజులకు మించి వారికి కేటాయించలేదు. కాబట్టి మంత్రి గారు ఈ విషయాన్ని కూడా పరిశీలించవలసి వుంటుంది. తర్వాత ఈ క్రిమినల్ కేసుల మీద రికవరిని ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలో సోషల్ ఆడిట్ చేసిన తరువాత జిల్లా పరిషత్ సమావేశంలో 19 మండలాలలోనే 50 లక్షల వరకు అవినీతి జరిగిందని ఒప్పుకున్నారు. ఇక్కడ మంత్రి గారు మొత్తం 13 జిల్లాల్లో కూడా కోటి ఐదు లక్షల రూపాయల దుర్వినియోగం అని చెప్పుతున్నారు. ఇంకా వివరాలను పరిశీలించుకోవల్సిందిగా కోరుతున్నారు. ఈ పథకాన్ని సరైన విధంగా రాష్ట్రములో అమలు చేయడం లేదు. అమలు చేయడానికి మంత్రి గారు ఏమైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: Sir, Participatory Research Asia అనే సంస్థ జాతీయ ఉపాధి హామీ పథకం తీరుతెన్నులు బాగా అధ్యయనం చేసి 19 జిల్లాల్లో 470 మండలాల్లో, 17,674 అక్రమాలు జరిగాయి. 80కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగిందని చెప్పడం జరిగింది. ఆ 80 కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగితే, మంత్రి గారు చాలా సింపుల్‌గా కోటి యాభై లక్షల రూపాయలని చెప్పడం మాత్రం సభను తప్పుదారి పట్టించడం సబబు కాదు. మొత్తం 80 కోట్ల రూపాయలు దుర్వినియోగం మొదటి సారి పదమూడు జిల్లాల్లో 60 కోట్లు, ఆరు జిల్లాల్లో 20 కోట్లు మొత్తం మీద 80 కోట్ల రూపాయల దుర్వినియెగంపై మంత్రి గారు ఏమి చర్య తీసుకున్నారో తెలియజేయ వల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. చిన్నారెడ్డి, : అధ్యక్షా, గౌరవసభ్యులు, రేవంత్ రెడ్డి గారుచాల ప్రశ్నలు వేసినారు. ఆయనకు ఈ ప్రభుత్వం పని తీరుకన్నా మంత్రి పనితీరు బాగాలేదని చెప్పడానికి చాలా ప్రయత్నం చేస్తున్నాడు.

(అంతరాయం)

అధ్యక్షా, జాతీయ ఉపాథి హామి పథకం ఈ రాష్ట్రములో 02.02.2006వ తేదిన అనంతపురం జిల్లాలోని బండ్లపల్లి గ్రామములో ప్రారంభించడం జరిగింది. ఈ రాష్ట్రములో మొదటి దశలో 13 జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది. మొదటి దశలో మొదలుపెట్టినటువంటి 13 జిల్లాలలో జరుగుతున్నటువంటి పనులపైన ఈ రోజు సోషల్ ఆడిట్ చేయడం జరిగింది. అదే ప్రకారంగా రెండవ దశలో మొదలు పెట్టినటువంటి అంటే 01.04.2007వ తేదిన రెండవ దశలో మిగితా ఆరు జిల్లాల్లో మొదలు పెట్టడం జరిగింది. ఈ రెండవ దశలో మొదలు పెట్టినటువంటి జిల్లాలలో సోషల్ ఆడిట్ వీలైనంత త్వరలో చేపట్టడానికి ప్రయత్నం చేస్తున్నాం . అందుకని అందుకని 19 జిల్లాల్లోనే అమలవుతున్న ఈ పథకం, కేవలం 13 జిల్లాలలోనే సోషల్ ఆడిట్ నిర్వహించినారనే మాట, ఏదైతే పనులు జరిగిన తర్వాతనే అంటే పనుల్లో తప్పు జరిగిందా, ఒప్పు జరిగిందా అనేది మనకు తెలుస్తుంది కాబట్టి, ఒక సంవత్సర కాలం పాటు పనులు జరిగిన తరువాత సోషల్ ఆడిట్ జరిపితే, ఆ తప్పులు జరిగిన విషయాలు తెలుస్తాయి. తప్పులు జరిగినట్లయితే ఈరోజు మన డిపార్టుమెంటు ఏర్పాటు చేసుకున్నటువంటి టీం ద్వారానే సోషల్ ఆడిట్ ద్వారానే పని తీరును గమనించడం జరుగుతుంది. ఆ పనితీరు ఆధారంగానే ఈ సోషల్ ఆడిట్‌లో చెప్పుకోవడం జరిగింది.

ముఖ్యంగా 1,278 మంది వివిధ స్థాయిలలో వున్న అధికారులపైనా చర్యలు తీసుకోవడం జరిగింది. అందుకని నేను ఎక్కడ కూడా చెప్పలేదు. మొత్తం 13 జిల్లాలలో కలిపి సంఖ్య చెప్పడం జరిగింది. ఇందులో అందరూ, కొడంగల్ యం .పి.డి.ఓ.తో సహా మిగితా అధికారులుకూడా వున్నారనే విషయాన్ని సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ రోజు దేశంలోనే, ఈ రాష్ట్రం బాగా వెనుకబడి వుందని చెబుతున్నారు. అది వాస్తవం కాదు. ఈరోజు ఆంధ్ర ప్రదేశ్‌లో అమలు అవుతున్న జాతీయ ఉపాధి హామీపథకం పై ఇలా దేశ వ్యాప్తంగా ప్రశంసలు వస్తున్నాయి. ఇంత ఫుల్ ప్లెజ్డ గా ఇంత అవినీతి రహితంగా అమలు అవుతుందని చెప్పడం జరిగింది. ఈనాడు, మనం చెప్పుకున్నట్టుగా 2,016 కోట్ల రూపాయలు ఇంతవరకు ఖర్చుపెడితే జరిగినటువంటి నిధుల దుర్వినియోగం కేవలం కోటి యాభై లక్షల రూపాయలు మాత్రమే. ఒక్కసారి కనుక మనం పర్శంటేజిలో లెక్క వేసినట్లయితే కేవలం .07 శాతం మాత్రమే ఈ రోజు దుర్వినియోగం అయింది. గతంలో అవతల కూర్చునటువంటి వ్యక్తులు, ప్రశ్నలు అడిగిన వ్యక్తులు, వారు అధికారంలో వున్నప్పుడు ఆ రోజు వున్నటువంటి పరిస్థితుల్లో అంటే కరువు వున్న పరిస్థితుల్లో కేంద్రం బియ్యం ఉదారంగా ఇస్తే, ఆ ఇచ్చిన బియాన్ని కూలీలకు చేర్చాల్సిన, బాధ్యత వారిపై వుంటే, ఆ ఇచ్చిన బియ్యంలో 25 శాతం వరకు దుర్వినియోగం జరిగిందని, on the floor of Assembly, స్వయాన ఆ కార్యక్రమాన్ని అమలు పరుస్తున్న మంత్రి గారే ఒప్పుకొన్నారు. కానీ వాస్తవంగా 40 శాతం కన్నా ఏ మాత్రం తక్కువ కాకుండా దుర్వినియోగం జరిగిందన్న మాట నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ రోజు .07 శాతంలో కూడా ఒక కోటి యాభై లక్షల రూపాయలలో ఒక కోటి రెండు లక్షల రూపాయలను కూడా ఈ రోజున రికవరి చేయడం జరిగింది. మిగిలిపోయిన కేవలం నలభై లక్షల రూపాయలు మాత్రమేవున్నాయి. అవి కూడా రికవరి చేస్తామని మనవి చేస్తున్నాను. ఈ రోజు మీరు చూడండి, out-look అనే గొప్ప మాగ్జేన్, లెటెస్టు ఎడిషన్, ఫిబ్రవరి మాసంలోనిది, ఎంత బాగా ఈ కార్యక్రమాన్ని గురించి వ్రాస్తున్నారంటే ... "Andhra Pradesh is clearly the winner in this respect. In the last six months, the social audits conducted jointly by the State Government and NGO's reveal the recovery of more than one crore by ensuring that the people who are involved in the embezzlement of money paid back the money that they have siphoned of. అదే మాదిరిగా వుండేటటువంటి ఈ కార్యక్రమాన్ని సోషల్ ఆడిట్ ను పర్యవేక్షింగే అధికారి ఈరోజు చెబుతున్నారంటే " We have become the first State to ensure that all the moneys are paid through bank accounts. Not only does it eliminate corruption and ensure transparency but also helps the poorest of the poor, by giving them access to banking facilities.

ఉ. 11.50

అదే మాదిరిగా హిందూ పత్రిక. చాలా గొప్ప పేరున్న పత్రిక. ఈ పత్రిక జనవరి 22 న ఇచ్చిన ఒపీనియన్ చదువుతాను. వీళ్ల ఆరోపణ లన్నీ బేస్‌లెస్. కేవలం మిత్ అని మనవి చేస్తున్నాను. Corruption in NREGS is a myth. అని రాయడం జరిగింది. This is an excerpt from that.

" A brief follow up visit to Andhra Pradesh enabled us to observed and appreciate various initiatives to prevent corruption in NREGA. For instance, the Government of Andhra Pradesh has taken the bold step of paying all NREGA wages through post offices. This is an example of the "separation of payment agencies from implementing agencies", as recommended in NREGA guidelines.

This system virtually removes any incentive the implementing agencies have to fudge muster rolls, since the payments are beyond their reach. In addition, Andhra Pradesh has put in place a system of institutionalized social audits, involving routine verification of NREGA records through participatory processes. Judging from our brief visit and from the social audit reports, these safeguards are quite effective. While various forms of petty corruption (such as bribes being taken by postmasters) have emerged from the social audits, there is no evidence of the sort of large scale fraud that plagued public works schemes in Andhra Pradesh just a few years ago. "

Sir, this is written by none other than "The Hindu:" Newspaper. అందుకని చాలా గొప్పగా ఈ కార్యక్రమం ఈ రాష్ట్రంలో జరుగుతూ వుంది. దయచేసి బురద చల్లడానికి ప్రయత్నం చేయవద్దు. ఏమైనా కనస్ట్రక్టివ్ సజెషన్సు ఉంటే తప్పకుండా ఇవ్వమనండి. ఎంక్వయిరీ చేయించి చర్య తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము. అందుకు ఏ మాత్రం వెనుకాడటం లేదు.

Q.No. 80 (661) :

MR. CHAIRMAN : Next question (Q.No.661) is postponed at the request of the Member.

**స్వల్ప వ్యవధి ప్రశ్నలు – సమాధానాలు**

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 80-a :

శ్రీ యెల్లారెడ్డి శివరామిరెడ్డి :

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) చెన్నై – అనంతపురం జాతీయ రహదారి నెం.205 ను రాయచూర్ వయా ఉరవకొండ, బళ్లారి వరకూ విస్తరించేందుకు ప్రతిపాదన ఏదైనా వుందా;

ఆ)అయితే, అనంతపురం నుండి ఉరవకొండ వరకు 30 కిలోమీటర్ల మేరకు దూరాన్ని, తగ్గించేందుకు ఏదైనా సాధ్యపడుతుందా?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి. జీవన్ రెడ్డి) :

అ) అవునండీ.

ఆ) అనంతపురానికి ఉరవకొండకు మధ్య డిస్టెన్సు తగ్గించేందుకు అవకాశం లేదు. కాని అనంతపురం నుంచి బళ్లారి మధ్య డిస్టెన్సు 28 కిలోమీటర్లు తగ్గే అవకాశం ఉంటుంది.

శ్రీ యెల్లారెడ్డి గారి శివరామి రెడ్డి : అధ్యక్షా, చెన్నై నుంచి అనంతపురానికి ఇచ్చిన రోడ్డును ఎక్స్‌టెండ్ చేయగలిగితే, ఎన్‌హెచ్ 63 కి లింక్ చేయగలిగితే, 30 కిలోమీటర్లకు తగ్గుతుందని చెప్పారు. దీనిని ఎప్పటి లోగా తీసుకుని ఇమీడియెట్‌గా శాంక్షను చేయించగలరు? ఎప్పుడు స్టార్టు చేస్తారు?

శ్రీ టి. జీవన్‌రెడ్డి : ప్రస్తుతం ఉన్న అనంతపురం, చెన్నై రోడ్డు ఎన్‌హెచ్ 205 వయా గుత్తి, గుంతకల్ ద్వారా ఉంది. దీని బైపాస్ ఉరవకొండ ద్వారా ప్రస్తుతం ఉన్న స్టేట్ హైవే, నేషనల్ హై వే గా రూపొందించుకున్నట్లయితే, అనంతపురం నుంచి చెన్నై కి డిస్టెన్సు 28 నుంచి 30 కిలో మీటర్లు తగ్గే అవకాశం ఉంటుంది. దీనిని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగింది. నేషనల్ హైవేగా బైపాస్‌ను కన్వర్టు చేయడానికి సాధ్యమైనంత త్వరగా మీరు సూచించినట్లు చేయడానికి తగు చర్యలు చేపట్టడం జరుగుతుంది.

MR. CHAIRMAN : Papers mentioned in the agenda are deemed to have been laid on the Table of the House.

**సభా సమక్షంలో ఉంచిన పత్రము**

A copy of the Andhra Pradesh Disaster management Rules, 2007 issued in GO Ms. No.1436, Revenue (DM.III) Department, Dated 14-11-2007, as required under Sub-Section(3) of Section-78 of the Disaster Management Act, 2005.

MR. CHAIRMAN : Now, the House is adjourned for Tea-Break.

**(The House then adjourned at 11-56 PM for Tea-Break)**

మ.12.50

(టీ విరామానంతరం సభ గం. 12. 54ని.లకు తిరిగి సమావేశమైంది)

(మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ప్రత్యేక ప్రస్తావన

**మాచపాడు గ్రామ పాఠశాల ఉపాధ్యాయుల సస్పెన్షన్ ఎత్తివేత గురించి**

శ్రీ ఎన్. రాజలింగం : అధ్యక్షా, రైతు రాజ్యం స్థాపించే ఉద్దేశ్యంతో, మన రాష్ట్ర ముఖ్యమంత్రి, డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు తలపెట్టిన జలయజ్ఞం లో భాగంగా, పోలవరం ప్రాజెక్టులో పాపి కొండలు మునిగిపోయే పరిస్థితి ఏర్పడ్డది. కనుక, నా నియోజక వర్గానికి సంబంధించిన నర్మది మండలం, మాచపాడు గ్రామానికి సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు కలిసి పాపి కొండలు చూడాలని విజ్ఞాన యాత్రకు వెళ్లాలని నిర్ణయించుకొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలా వెళ్లడంపై బ్యాన్ ఉందని ఒప్పుకోలేదు. గ్రామస్థులను తీసుకువెళ్లి ఒత్తిడి చేశారు. గ్రామ సర్పంచ్, ఎమ్.పి.టి.సి. తోబాటు ఈ 70మంది విద్యార్థులు పాపికొండలు చూడడానికి 16 వ తేదీన బయలుదేరి వెళ్లారు. పాపికొండలకు రెండు కి.మీ. దూరంలో మొద్దులగూడెం ఉంది. రోడ్డుకి అడ్డంగా ఉన్న కరెంటు వైర్స్ బస్సుపై ఉన్న లగేజీకి తాకడం వల్ల, షార్ట్‌సర్క్యూట్ జరిగి బస్సుపైన ఉన్న సామానంతా కాలిపోవడం జరిగింది. బస్సు కూడా తగలపడిపోతుండగా, అక్కడ ఉన్న గ్రామస్థులు సహాయం చేయగా, విద్యార్థులు, సర్పంచ్, ఎమ్‌పి.టిసి. టీచర్లు అందరూ ప్రాణాలతో బయట పడ్డారు. ఇది రాష్ట్రంలోనే సంచ

లనం కలిగించిన సంఘటన. స్థానికంగా ఉండే ప్రజలు, ఐ.టి.డి.ఎ. వారు శ్రమ చేయడం వల్ల, భద్రాచల శ్రీరామ చంద్రుని దయవల్ల ఎటువంటి ప్రాణ నష్టం లేకుండా అందరూ ఇళ్లకు చేరిన పరిస్థితి ఏర్పడింది. నా నియోజకవర్గం కాబట్టి నేను చూడడానికి వెళ్లాను. పది, ఇరవై మంది పిల్లలు గాయపడ్డారు. కరెంటు తీగలు బస్సుపై పడడం వల్ల, కరెంటు కనక్షన్ ఉండడం వల్ల ఎర్త్తైనందువల్ల, పది పదిహేను మంది పిల్లలకు కాలిన గాయాలయ్యాయి. మందలించే సందర్భంలో, ఉరంతా వెయ్యిమంది ఏమిచేశారంటే, పాఠశాల ఉపాధ్యాయులది తప్పు కాదని, విహార యాత్రలపై బ్యాన్ ఉన్నా గ్రామస్థుల వత్తిడి, పిల్లల వత్తిడి వల్లే వారు విహార యాత్రకు తీసుకువెళ్లారని చెప్పారు. బ్యాన్ ఉన్నా ఉపాధ్యాయులు విహార యాత్రకు తీసుకువెళ్లినందుకు డి.ఇ.ఓ. గారు ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడానికి ఆదేశాలు జారీ చేశారు. మీ ద్వారా పాఠశాల విద్యాశాఖ మంత్రి గార్కి విజ్ఞప్తి చేసేదేమంటే గ్రామస్థుల వత్తిడి వల్లే ఇది జరిగింది కనుక మంత్రి గారు ఆదేశాలు పంపి ఆ ఉపాధ్యాయులను సస్పెన్షన్ నుండి కాపాడాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను.

311వ నియమం క్రింద ప్రస్తావించిన అంశము పిట్లం (హైదరాబాద్) చౌరాస్తా నుండి బొగ్గు గుడిసె చౌరాస్తా రోడ్డు (నిజాం సాగర్ ద్వారా) విస్తరణ గురించి.

SRI .T.Jeevan Reddy : The name of the road is “Annasagar Pitlam road” from Km 0/0 to 10/5 in Nizamabad district. It is an important Major district road. The surface from Km 0/0 to 10/5 is single lane BT. The road connects two State Highways (i) Hyderabad-Medak –Bhodan road, and (ii) Sangareddy-Nanded-Akola road. It takes of Hyderabad – Medak – Bhodan road at Km 128/4 and Joints at Km 89/2 of Sangareddy-Nanded – Akola road.

The major sugarcane industry M/s. Gayatri Sugars Pvt. Ltd., is located at Km 5/6 to 6/0. Daily 100 Nos. of Tractors and 400 Nos. of bullock carts convey sugarcane during crushing season ie., from November to March.

For widening to two lanes for the 10.50 Kms., an amount of Rs. 500.00 lakhs required. This widening is proposed under Central Road Fund (CRF) and will be taken up on receipt of sanction from Government of India.

శ్రీ ఆర్. వెంకటరామిరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు ఇది ముఖ్యమైన రోడ్డు అని చెప్పారు. నిజాం ప్రభుత్వ కాలం నుండి ఈ రోడ్డు అలాగే ఉంది. As on today గాయత్రి షుగర్స్ ఉండడం వల్ల ట్రాఫిక్ పెరిగి యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. గౌరవ మంత్రి గారు పర్మనెంట్‌గా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కానీ టెంపరరీగా ఇప్పుడు చేస్తే బాగుంటుంది. ఎందుకంటే, During crushing season it is very difficult for the farmers..... నిన్ననే నేను ఊరికి వెళ్లాను. ఎక్కడ పడితే అక్కడ చెరకు ట్రాక్టర్స్ నిలబడ్డాయి. కాబట్టి, మీ ద్వారా గౌరవ మంత్రి గార్ని కోరేదేమంటే, I am very thankful .

మ. 1.00

టెంపరరీగా అయినా సరే తగు విధంగా ఏవైనా చర్యలు తీసుకుని రోడ్లను మరమ్మత్తులు చేసి, మార్చి మాసంలో చెరుకును గానుగ ఆడించేందుకు వీలుగా, చెరుకు రైతుల ఇబ్బందులను

తొలగించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. ఆ సమయంలో బండ్లు, జీపులు ఎక్కువగా ఆ రోడ్లపై తిరగడం మూలంగా అక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. అందువల్ల అక్కడి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అక్కడి రైతుల అవసరాలను తీర్చే విధంగా, ప్రమాదాలను నివారించి, చెరుకును ఫ్యాక్టరీలకు గానుగాడించేందుకు తీసుకు వెళ్లడంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించవలసిందిగా, అందుకు తగు చర్యలు వెంటనే గవర్నమెంటును తీసుకోవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, ఈ విషయంలో చెరుకు ఫ్యాక్టరీల యజమానులందరితో మాట్లాడాల్సి ఉంది. తమరు చెప్పిన అంశాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెడతాను. అక్కడ ప్రయివేటు ఫ్యాక్టరీల వారు కూడా ఉన్నారు. వారందరితో మాట్లాడి తమరు ప్రపోస్ చేసినట్లుగా ప్రభుత్వం నుంచి 50 శాతం నిధులను కేటాయించడం జరుగుతుంది. ప్రైయివేటు ఫ్యాక్టరీల వారి నుంచి తమరు 50 శాతం నిధులను ఇప్పించగలిగితే బాగుంటుంది. ఆ విధంగా తమరు ప్రయత్నించండి. ఫ్యాక్టరీల వారి నుండి ఈ బడ్జెటులో నేను ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి , తప్పకుండా ప్రభుత్వం నుంచి మరో 50 శాతం నిధులను బిఫోర్ మార్చి ఇప్పిస్తానని తెలియజేస్తున్నాను. ఈ రోజునే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెడ్తాను. తప్పకుండా నిధులు ఇప్పించి తప్పకుండా పనులు ఆరంభించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది.

## గవర్నరు ప్రసంగంపై చర్చ

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకునే ఈ రాష్ట్ర ప్రభుత్వంలో సంక్షేమ హాస్టల్స్ పరిస్థితి చాలా దుర్భరంగా, చాలా దారుణంగా ఉంది. రాష్ట్రంలో 5 వేల 324 ఎస్‌సి, ఎస్‌టి బిసిల హాస్టల్సు ఉంటే అందులో 1753 హాస్టల్సు ఇంకా అద్దె భవనాలలో ఉన్నాయంటే దాని గురించి మీరు ఆలోచన చేయాలి. ఈ విధంగా ఉంటే ఈ ప్రభుత్వం సంక్షేమ రంగంలో ఏ విధంగా ఈ అభివృద్ధిని సాధిస్తుందో ఒకసారి ఆలోచన చేయాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. భావి భారంత పౌరులు , ఈ దేశానికి ముందు ముందు ఉపయోగపడే పిల్లల పట్ల ఈ ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరి ఏ విధంగా ఉందో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. అదే విధంగా ఎస్‌సి రెసిడెన్షియల్ పాఠశాలలలో 3,500 టీచరు పోస్టులు , ఎస్‌టి రెసిడెన్షియల్ స్కూల్సులో 2 వేల 56 టీచర్సు పోస్టులు , ఒక్క టీచింగ్ పోస్టులే కాదు, వార్డెన్సుగాని, మేట్రన్సు గాని దాదాపు 420 పోస్టులు భర్తీ చేయబడకుండా ఇంకా ఖాళీగా ఉన్నాయి. అంటే ఈ ప్రభుత్వానికి సంక్షేమం పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

అంతేగాకుండా ఈ హాస్టల్సులో చూస్తే 50 శాతం పైగా హాస్టల్సులో కాంపౌండు వాల్సు లేవు.కిటికీలు, తలుపులు, టాయిలెట్సు, కరెంటు, బాత్‌రూమ్సు ఏవీ లేక అవి నరక కూపాలుగా , మృత్యుకుహరాలను మరపించే రీతిలో ఉన్నాయి. ఈ హాస్టల్సు పరిస్థితి చాలా దారుణంగా ఉంది.

ఈ మధ్య మనం గమనించినట్లైతే ఈ ప్రాంతాలలో విషజ్వరాల వల్ల, అంటురోగాల వల్ల, పాము కాటు వల్ల లేదా స్నానాల నిమిత్తం పిల్లలు బావులు, చెరువులు కుంటలకు పోయి చనిపోవడం

వంటివి జరుగుతున్నాయి. అలాగే శిథిలావస్తలో ఉన్న హాస్టలు భవనాల పై కప్పులు కూలి పోవడం మూలంగా దాదాపు 310 మంది విద్యార్థులు చనిపోవడం జరిగింది. ఈ ప్రభుత్వం ఏ విధంగా చూస్తున్నదో ఒకసారి ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను.

ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కనీస సదుపాయాలు లేక హాస్టల్సులో వుంటున్న 4 వేల మంది విద్యార్థులు హాస్టల్సులో ఉండటానికి భయభ్రాంతులయ్యారు. దానితో హాస్టల్సు వదలి ఇళ్లకు వెళ్లిపోయారు. అంటే ఈ నాడు ఈ హాస్టల్సు నిర్వహణ ఏ తీరుగా, ఏ రీతిలో ఉందో ఒకసారి మనం గమనించాలి. ఈ హాస్టల్సు నిర్వహణ బాగా చేయండి. విద్యార్థులను సరిగా చూడండని మానవ హక్కుల కమిషన్ మందలించడం కూడా జరిగింది అధ్యక్షా. కోర్టు కూడా చాలా సార్లు తప్పు పట్టింది. లోకాయుక్త హెచ్చరించింది. అయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టనట్లయినా లేదని మనవి చేస్తున్నాను.

గీత, చేనేత, మత్స్య, పద్మశాలి, మేదర, వడ్రంగి, కుమ్మరి, కమ్మరి, నాయీ బ్రాహ్మల వంటి చేతి వృత్తుల వారికి గతంలో తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రూ. 430 కోట్లతో ఒక ప్రత్యేకప్యాకేజీ ఏర్పాటు చేసింది. 7 లక్షల 63 వేల మందికి సహాయం చేసింది. ఈ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్ అభ్యుదయ పథకం ఏర్పాటు చేస్తాము, రూ. 1300 కోట్లు ఖర్చు పెడతాము, 5 సంవత్సరాలలోగా 10 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పడం జరిగింది. కానీ , ఇవన్నీ గాలి మాటలు, వారు ఏ ఒక్క వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదు. రూ. 5 కోట్లతో ఇంతమందికి ఏ విధంగా ఉపాధి కల్పిస్తారు. ఏ 4 లేక 5 వేల మందికి ఉపాధికల్పించి వీరందరి ఆశలనూ అడియాశలు చేశారు. వీరి మాటలకూ, చేతలకూ ఎంత తేడా ఉంటుందో దీనికంటే వేరే నిదర్శనం అవసరం లేదు అధ్యక్షా.మత్స్యకారులకు జీవో నెంబర్ 23 ఈ మధ్యకాలంలో తీశారు అధ్యక్షా. గౌడ, పద్మశాలి, మున్నూరు కాపు, ముదిరాజ్ వీరంతా ఆర్థికంగా , సామాజికంగా అభివృద్ధి చెందారు కాబట్టి , వీరు బిసి లుగా ఉండ వలసిన పని లేదు. అందుచేత వీరిని ఓసీలు గా మార్చాలని ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది, దానిని మానుకోవలసిందిగా మీద్వారా మంత్రి గారికి విన్నపం చేస్తున్నాను అధ్యక్షా.ఇక గీత కార్మికులకు సంబంధించి అధ్యక్షా, 50 కి.మీ లోపు తాడిచెట్లు లేకపోతే అటువంటి సంఘాలు రద్దు చేయడం జరుగుతుందని చెప్పారు. దీని వల్ల వేలాది మంది గీత కార్మికులు ఉపాధి కోల్పోయారు. 15 మంద గీత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, రఘునాథ రెడ్డి గారు టీచరు . టీచరు అంటే సంఘంలో బాగా గౌరవం వుంటుంది. ఎందుకంటే వారు అభద్దం చెప్పరని అందరూ అనుకుంటారు. అబద్ధం అనే పదం అన్‌పార్లమెంటరీ అయితే, నేను పదం మారుస్తాను. సత్య దూరమైన మాటలు వారు మాట్లాడరు. ఇందాక వారు చెప్పేది నేను వింటున్నాను. సరే వారేదో చెబుతున్నారని వింటూనే ఉన్నాను. ఒకటి, రెండు, మూడు ఇక చెబుతూనే పోతున్నారు. ఇక వరస పెడుతూనేవున్నారు. అధ్యక్షా, నేను రెండు మూడు విషయాలు మాట్లాడాలండీ. వారు గౌడ, పద్మశాలి, మున్నూరు కాపు, ముదిరాజ్ అవి ఏవో బిసిల నుంచి తొలగించాలని జీవో తెచ్చారని అన్నారు. చూపించండి. అది గవర్నరు ప్రసంగంలో లేదని చెప్పారు, ప్రాధాన్యత లేదని చెప్పారు. అది ఒక విషయం . మరో

విషయం అండీ ఈ 4 ఏళ్లలో హాస్టలు బిల్డింగుల కప్పులు పగిలి మీద పడి 310 మంది విద్యార్థులు చనిపోయారని చెప్పారు

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: మీరు రిప్లైలో కాదని ఘాటుగా సమాధానం చెప్పండి.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : మీరు తర్వాత తప్పులని చెప్పండి. మా అభిప్రాయాలు మేము చెబుతాము. అబద్ధాలను చెప్పవలసిన అవసరం మాకు లేదు.

ము.1.10

అధ్యక్షా, ఈ మధ్యనే సునామీ విచ్చింది. అంటే మీరు అధికారంలోకి విచ్చినతరువాత. దాదాపు 107 మంది మత్స్య కారులు చనిపోయారు. కేంద్రం నుండి రు.312 కోట్లు మత్స్యకారుల కోసం పంపిస్తే. ఆ నిధులేమైనాయి, అతిలేదు, గతీలేదు. ఏమైపోయాయే చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం పై వుంది. అదేవిధంగా వాళ్లకు పునరావాసం కల్పిస్తామన్నారు. వాళ్లకు పడవులు లేవు, వలలు లేవు, ఇళ్లు అంతకంటే లేవు. వాళ్ల కలలు కలలుగానే నిలిచిపోయాయి. ఈ ప్రభుత్వం వాటిని నిజాలు చేయలేదు. 70 వేల కుటుంబాలలో ఉండే బలహీన వర్గాల వాళ్లకు సంబంధించి 14 లక్షల గొర్రెలు చనిపోతే. రు.2,60 కోట్లు నష్టం వస్తే. వాళ్లకు ఒక్క పైసా గాని, బొట్టుగాని, కనీసం టూటుబొట్టు గాని ఇచ్చిన పాపాన ఈ ప్రభుత్వం పోలేదు. వాళ్లను ఆదుకోలేదని ఈ సభద్వారా తమకు తెలియజేస్తున్నాను. మురళీధరన్ కమీషన్ సిఫార్సులు ఏమైనాయి. అనంతరాములు కమీషన్ సిఫార్సులు ఏమి అయినాయి. వీళ్లు దానిని బుట్టదాఖలు చేసినారు. ఇంకొకటి, మేము అధికారంలోకి వస్తే ఆరు నెలల లోపల 50 వేల యస్.సి, యస్.టికి బ్యాక్‌లాగ్ పోస్టు భర్తీ చేస్తాము. 70 వేల బి.సి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. అరచేతిలో వైకుంటం చూపించారు. వారి ఆశలు అడియాశలు చేశారు. బలహీన వర్గాలకు పచ్చిమోసం, దగా చేశారని తమ సభ ద్వారా తెలియజేస్తున్నాను. ఫిలప్ చేసిన పోస్టులు యస్.సిలు 564, యస్.టిలు 1224 మొత్తం 1788. వీళ్లు ఫిలప్ చేస్తామని చెప్పిందేమే లక్షా ఇరవై వేల బ్యాక్‌లాగ్ పోస్టులు. ఫిలప్ చేసింది 1788 పోస్టులు. అంటే వీళ్లు చెప్పేవన్నీ కాకి లెక్కలుంటాయి. కాగితాల మీద మాత్రమే ఉంటాయి. ఆచరణలో ఏమి ఉండవనేదానికి ఇంతకంటే సజీవ సాక్ష్యం ఏమి ఉంటుంది. చేనేత కార్మికులు, 50 వేల మంది చేనేత కార్మికులున్నారు. ఈ ప్రభుత్వ కార్మిక వెతిరేక చర్యల వలన 513 మంది చేనేత కార్మికులు ఆకలి చావులు, ఆత్మహత్యలు ద్వారా చనిపోయారు. వారికి ఏమోమే చెప్పారు అధ్యక్షా. చనిపోతే లక్షా యాభై వేల రూపాయలు పరిహారం ఇస్తామని చెప్పారు. 50 వేల మందికి వృధాప్య పెన్షన్‌లు ఇస్తామన్నారు. 10 వేల ఇళ్లు కట్టిస్తామన్నారు. చేనేత వస్త్రాల 10 శాతం రెబేట్ ఇస్తామన్నారు. 25 కేజీల బియ్యం ఉచితంగా ఇస్తామన్నారు. ఏ ఒక్కటి కూడా హామీ నిలబెట్టుకున్న పాపాన పోలేదు.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, అంతేకాకుండా, గౌరవనీయులు మంత్రులు రోశయ్యగారి అధ్యక్షతన ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని నియమించారు. వాళ్లు చెప్పారు, చేనేత కార్మికులకు తీరని అన్యాయం జరుగుతూ వుంది. మూడు వందల కోట్ల రూపాయలతో ప్రతేక ప్యాకేజీ కావాలంటే. దానిని కూడా బుట్ట ధాఖలు చేసిన ఖనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. మంత్రివర్గం 35 సిఫార్సులు

చేసింది. ఇంతవరకు ఒక్క సిఫార్సుకూడా అమలు చేసిన పాపాన పోలేదు. కానివ్వండి, మళ్లీ రేపు కూడా కంటిన్యూ చేయవలసి వస్తది, రేపు ఫ్రీగా చర్చించుకుందాం.
(ప్రతిపక్ష నాయకులు సభ్యులు పల్లె రఘునాధ రెడ్డి ప్రసంగాన్ని కొనసాగించాలని కోరుతూ సభకు అంతరాయం)

మిష్టర్ డెప్యూటి ఛైర్మన్ : కంటీన్యూ చేయండి.

శ్రీ పల్లె రఘునాధ రెడ్డిః అధ్యక్షా, మీరు రికార్డులు తీయండి. ఎంతమంది అధికార పక్షం వాళ్లు మాట్లాడారో. కనీసం వాళ్లకు మాకు కేవలం నాలుగు శాతమే ఓట్ల తేడా. వాళ్లు తీసుకున్న సమయంలో, నాలుగు నిమిషాలు తగ్గించి అవకాశం ఇవ్వండి, ఒక్కళ్లే మాట్లాడేది.

మిష్టర్ డెప్యూటి ఛైర్మన్ : మాట్లాడండి, కంటీన్యూ చేయండి.

శ్రీ పల్లె రఘునాధ రెడ్డిః అధ్యక్షా,యస్.సి, యస్.టి ఉప ప్రణాళిక నిధులను, ఇతర పథకాలకు మళ్లించారు. జి.వో నెం.26, తేది.09.12.2005 శాసన సభా నియోజక వర్గాల అభివృద్ది నిధులకు వీళ్లు మళ్లించిన మాట వస్తవమా కాదా. యస్.సి ఉప ప్రణాళిక 16.2 శాతం, యస్.టిలకు 6.6 శాతం కేటాయించాలి. ఈ మొత్తం నిధులన్నింటిని ఎ.సి.డి.ఎఫ్‌లకి మళ్లించాలి. యస్.సిలకు, యస్.టిలకు తీరని అన్యాయం చేశారు. అదేవిధంగా, మైనారిటీలకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు మైనారిటీల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేసింది. ఉర్దును ద్వితీయ అధికార భాషగా ప్రకటించాం. 10 శాతం ఇళ్లు ప్రతేకంగా కట్టించాం. అప్పట్లో, 600 మసీదులు, షాదికానాలు, 7500 మసీదుల మరమ్మత్తులు చేస్తే. కనీసం మసీదులకు సున్నం కొట్టేందుకు కూడా మీరు నిధులివ్వలేదు. అదేవిధంగా, తత్కాలు, రోషిని, దుకాన్, మకాన్ అనే పథకాలను రద్దు చేశారు. ఈ ప్రభుత్వం స్టేట్ మైనారిటీ కార్పోరేషన్, స్టేట్ మైనారిటీ కమీషన్, స్టేట్ వక్ఫ్ బోర్డు, ఆంధ్ర ప్రదేశ్ ఉర్దు అకాడమీ వంటి సంస్థలకు నిధులు లేకుండా. వాటిని నిర్వీర్యం చేసి. మైనారిటీల అభివృద్ధికి ఏమాత్రం తోడ్పడకుండా పోయింది ఈ ప్రభుత్వం. తరువాత, లా అండ్ ఆర్డర్ అధ్యక్షా.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

శ్రీ పల్లె రఘునాధ రెడ్డిః అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రజలను కలచివేస్తున్న, కలవరపెడుతున్న, అతి ప్రధానమైన సమస్య లా అండ్ ఆర్డర్ సమస్య.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

శ్రీ పల్లె రఘునాధ రెడ్డిః అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రజలను కలచివేస్తున్న, కలవరపెడుతున్న, అతి ప్రధానమైన సమస్య లా అండ్ ఆర్డర్ సమస్య. ఏ పూట, ఏ క్షణము, ఏ నిమిషంలో ఏమి జరుగుతుందో ప్రణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతికే పరిస్థితి ఈ రాష్ట్ర ప్రజలకు వచ్చింది. అందరూ భయాందోళనతో ఉన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 128 మంది తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల యొక్క ప్రాణాలను బలిగొన్నారంటే. ఇది రాక్షస పాలన కాదా. కిరాతక పాలన కాదా. ఉగాండాలో ఈదీ అమీన్‌ను మైమరిపించే రీతిలో ఇక్కడ రాష్ట్ర పరిపాలన సాగుతుంది. రోజుకు 7 హత్యలు జరుగుతున్నాయి. 3 హత్యాచారాలు, 4 కిడ్నాప్‌లు, 5 దొగతనాలు. ఇంకా చాలా ఉన్నాయి, కొన్ని మాత్రం చెప్పక తప్పదు. అంటే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అప్పుడు, 2007, జూలై వరకు 6,759 హత్యలు జరిగాయి. రికార్డు అధ్యక్షా, క్రైమ్ రికార్డులు ఉన్నాయి.

దోపిడీలు 477 జరిగాయి, దొంగతనాలు,77,379 జరిగాయి, దాడులు, 5,530 జరిగాయి, కిడ్నాప్‌లు దాదాపు 10 వేల వరకు జరిగాయి.... (మైక్ కట్ అయ్యింది)

శ్రీ జి.తిప్పే స్వామిః గౌరవ సభ్యులు శ్రీ పల్లె రఘునాధ రెడ్డిగారు సత్యదూరమైన విషయాలు మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ః అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో ప్రసంగిస్తూ. ఈ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో గత మూడున్నర సంవత్సరాలకు పైగా రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కానివ్వండి. సంక్షేమ కార్యక్రమాలు కానివండి విశదీకరించడం జరిగింది.

(అంతరాయం)

మ.1.20

శ్రీ పల్లె రఘునాధ రెడ్డి : అధ్యక్షా, ఇవి ఇందిరమ్మ గ్రామాలు కాదు మొత్తం అవినీతి గ్రామాలు. ఈ ఇందిరమ్మ ఇండ్లలో జరిగే అన్యాయాల గురించి మీరు గమనిస్తే, ఎవరైతే చనిపోయారో వారికి పెన్షన్స్ ఇస్తున్నారు. కావలసిన వారికి ముప్పై, ముప్పై అయిదు సంవత్సరాల వారికి కూడా పెన్షన్స్ ఇస్తున్నారు, అదే వేరే పార్టీకి సంబంధించిన వారికి మాత్రం 65 సంవత్సరాలు దాటిన అర్హులైనటువంటి వారికి ఇవ్వడం లేదు. ఒక ఇంట్లో భార్యకి, భర్తకి, కొడుకు మరియు కోడలికి కూడా ఇచ్చినటువంటి సందర్భాలున్నాయి. అదే విధంగా ఉద్యోగస్థుల భార్యలకు కూడ ఇస్తున్నారు.

ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో ఒక్క గుడిసె కూడా ఉండకూడదని చెప్పడం జరిగింది. ఆ రికార్డ్స్ ఉన్నాయి అవి మీ పరిశీలనకు పంపిస్తున్నాను. పక్కన ఎంతో మంది గుడిసెలలో ఉంటే ఫోటోలు కూడా తీసుకువచ్చాను. నేను అనంతపూర్ జిల్లాలో దాదాపు వెయ్యి మందితో నిజంగా అర్హత ఉండేవాళ్లు గుడిసెల్లో నివసించేవాళ్లు, అరవై సంవత్సరాలు దాటిన వృద్ధులు, 40 శాతం పైన ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వాళ్లను తీసువచ్చాను. ఒక పెద్ద పెరేడ్ చేశాను. వెయ్యి మంది మూడు పంచాయతీల్లో ఉండాలంటే రాష్ట్ర వ్యాప్తంగా నిజంగా ఎన్ని కోట్ల మంది ఇబ్బంది పడుతున్నారో ఆలోచించవలసిన అవసరం ఉంది. అన్ని గుడిసెలు మరియు వాళ్లను నిలబెట్టి తీసిన ఫోటోలతో సహా ఆధారాలు ఉన్నాయి. వీటిని పరిశీలించవలసిందిగా నేను కోరుతున్నాను . అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం అంతా అవినీతి మయం . ఇది జలయజ్ఞం కాదు, అది ధనయజ్ఞం. కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని కాగ్ నివేదిక చెప్పినా మన మంత్రులు కొంత మంది కాగ్ ఏమైనా భగవద్గీతా అని అంటున్నారంటే, దీన్నిబట్టి మీరు అర్థం చేసుకోండి ఎంత అవినీతిలో కూరుకుపోయిందో? అదే విధంగా ఇది మేఘ మధనం కాదు అధ్యక్షా? మనీ మధనం. దాదాపు నూరు కోట్ల రూపాయలు ఖర్చు పెడితే కనీసం నూరు చినుకులు కూడా పడలేదు, అందుకే అది మనీ మధనం . అది సర్వ శిక్షా అభయాన్ కాదు. ఈ సర్వ శిక్షా అభయాన్‌లో దాదాపు నూరు కోట్ల రూపాయలు దుర్వినియోగం అయింది.

గృహాలకు సంబంధించి చూసినట్లైతే, ఈ మధ్యనే గృహ సర్వే చేశారు. అందులో 7.5 కోట్లు దుర్వినియోగం చేశారు.

ఇక ఆరోగ్యశ్రీ గురించి చూస్తే, అది ఆరోగ్యశ్రీ కాదు అనారోగ్యశ్రీ. దాదాపు కార్పోరేట్ ఆసుపత్రులకు డబ్బులు చేకూర్చే విధంగానే దానిని చేర్చారు తప్ప మరోటి కాదు. అదే విధంగా ఆరోగ్యశ్రీ కొరకు ప్రభుత్వం ఖర్చు పెడుతున్న డబ్బు ప్రభుత్వ ఆసుపత్రులకు ఖర్చు పెడితే అవి బాగుపడతాయి .

ఈ పార్టీ అధికారంలోకి రాక మునుపు మ్యుమంత్రిగారు ప్రజలతో తమ ప్రభుత్వం వస్తే ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోడని చెప్పారు. కానీ , ఈ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దాదాపు 4,500 మంది రైతులు, అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారంటే ఇది రైతు రక్షక ప్రభుత్వమా? లేక రైతు భక్షక ప్రభుత్వమా అన్నదానిని ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను .

(అంతరాయం)

డా.రాయపాటి శ్రీనివాస్: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు పదవీ బాధ్యతలు చేపట్టగానే ఎన్నికలకు ముందు ఏదైతే రైతాంగానికి, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ఇస్తామని హామీ ఇచ్చారో తన తొలి సంతకంగా ఉచిత విద్యుత్తుకు సంబంధించిన ఫైలు మీద సంతకం పెట్టిన గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ నాటికి మూడున్నర సంవత్సరాలకు పైగా ఉచిత విద్యుత్తు అమలు జరుగుతున్నటువంటిది వాస్తవమా కాదా అని గౌరవ సభ్యులను అడుగుతున్నాను . అదే విధంగా మరి అంతకు ముందు విద్యుత్తు చార్జీలు అనేక సార్లు పెంచినటువంటి పరిస్థితి . ఉచిత విద్యుత్తు వ్యవసాయానికి ఇస్తున్నా 1250 కోట్ల రూపాయలు విద్యుత్తు బకాయిలు వ్యవసాయానికి సంబంధించి రద్దు చేసినా ఒక్క నయా పైస కూడ విద్యుత్తు టారిఫ్ ఏ వర్గం వారికి కూడా భారం పెంచనటువంటి ఈ రాష్ట్రంలో విద్యుత్ సప్లై అమలు జరుగుతందన్న మాట వాస్తవమా కాదా అని అడుగుతూ విద్యుత్ బోర్డు తమ పని తీరును బాగా మెరుగు పర్చుకోవడం వలన ట్రాన్స్‌మిషన్ ఆర్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్‌ను కంట్రోల్ చేసుకోవడం వలన ఈ విధంగా సాధ్యమైందని చెప్పి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడితో విద్యుత్ బోర్డు కొనసాగిస్తుందని ఈనాడు భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇందిరమ్మ కార్యక్రమం మన రాష్ట్రంలో అమలు జరిగింది . ఆ ఉన్నటువంటి పెంక్షన్స్‌ని సుమారుగా 17, 18 లక్షలు ఇచ్చేవారు. రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యేనాటికి ఈనాడు రెండవ ఫేస్ ఇందిరమ్మతోని 47 లక్షల మందికి పైగా పెంక్షన్స్‌కి అర్హులుదారులుగా వారికి మంజూరు పత్రాలు ఇచ్చి పంపిణీ చేయడమే కాకుండా అంతకు ముందున్న 75 రూపాయలను నెలకి 200 రూపాయలు చొప్పున ఇచ్చి అంతకు ముందులాగా మూడు నెలలకో నాలుగు నెలలకో, ఆరు నెలలకో ఏదో జన్మభూమి సమావేశాలప్పుడో డబ్బు పంపిణీ చేయడం కాకుండా ప్రతి నెలా ప్రభుత్వ ఉద్యోగస్థులకు ఏ విధంగా జీతాలు ఇస్తున్నారో అదే విధంగా పెంక్షన్‌కి సంబంధించినటువంటి కార్యక్రమం 1, 2, 3 తారీఖుల్లో పంపిణీ జరుగుతున్నటువంటి మాట గ్రామ గ్రామానికి అందుతున్న విషయం వాస్తవమని నేను ఈ సమావేశంలో చెబుతున్నాను .
అదే విధంగా ఆరోగ్యానికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా డా.రాజశేఖర్‌రెడ్డిగారు మరి స్వతహాగా డాక్టర్‌గారు, పులివెందులలో అనేక సంవత్సరాలు ప్రాక్టీస్ చేసినటువంటి వారు. రాష్ట్ర ప్రజల

సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గతంలో కొంత నిర్లక్ష్యం చేయబడినటువంటి వైద్య రంగాన్ని పటిష్ట పరిచేటటువంటి రీతిలో డాక్టర్స్ నియామకం పెద్ద ఎత్తున డా.రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత డార్టర్స్ నియామకం కానివ్వండి, స్టాఫ్ నర్సెస్ నియామకం,హెల్త్ సూపర్‌వైజర్స్ కానివ్వండి కావలసినటువంటి సబ్‌స్టాఫ్‌ను కూడా పెద్ద ఎత్తున నియామకాలు చేస్తూ ఈ నాడు మనం రాష్ట్రంలో ఎక్కడికి వెళ్తున్నా లేదా ఎవరి జిల్లాల్లో వారు ఏమూలకి వెళ్తున్నా కూడా 108 వెహికిల్స్ ఎదురవుతున్నాయి. అనేక మందికి ఆక్సిడెంట్స్‌లో తీవ్రమైనటువంటి ప్రాణాపాయ స్థితిలో ఉన్నటువంటి వారిని అర్జంటుగా 108 వాహనం వారికి అందుబాటులోకి వచ్చి తీసుకెళ్లి గవర్నమెంటు ఆసుపత్రులలోనో లేదా దానికి సంబంధించిన వారు కోరినటువంటి మేరకు ఏదైనా ప్రయివేట్ ఆసుపత్రులలోనో ఎమర్జెన్సీ సర్వీసెస్ అందజేస్తున్నటువంటి మాట వాస్తవమని చెబుతూ అదే విధంగా పిఎసి స్థాయిలో మొబైల్ పిహెచ్‌సికి 104 సర్వీసెస్‌ని ప్రారంభించబోతున్నారని చెబుతూ అదే విధంగా ఆరోగ్యశ్రీకి సంబంధించినటువంటి పథకం పేద ప్రజలు నూటికి 70, 75 శాతం ప్రజలు కార్పోరేట్ హస్పటల్స్‌లో ఉన్నటువంటి ఫ్లోట్స్‌లో వెళ్తూ ఈ హస్పటల్స్‌లోకి మనం ఎప్పుడైనా లోపలికి వెళ్లగలమా, మెట్లెక్కగలమా అని ఊహించలేనటువంటి పరిస్థితిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గుండె మరియు మూత్ర పిండాలకు సంబంధించి ఆపరేషన్ చేయించుకోవాల్సినవారు కానివ్వండి మరియు బ్రెయిన్‌కి సంబంధించినటువంటి సర్జరీస్ కానివ్వండి 2 లక్షల వరకు ఇన్సూరెన్స్ వచ్చే విధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టి అనేక మందికి ఉపయోగపడుతుందని చెబుతున్నాను.

మ.1.30

డాక్టర్ రాయపాటి శ్రీనివాస్: అదే విధంగా ఇందిరా క్రాంతి పథకానికి సంబందించి, పావల వడ్డీకి సంబందించినటువంటి రిలీఫ్‌ను మరి గతంలో మైక్రో ఫైనాన్స్ కంపెనీలు వుండేవి. అధ్యక్షా, గిర,గిర వడ్డీలు పెరిగి, అవి కట్ట లేక ప్రజలు ఆత్మహత్యలు చేసుకున్నటువంటి పరిస్థితులు వున్నాయి. వారి కుటుంబాలు బాగుపడాలనే ఉద్దేశంతో పావల వడ్డీ పథకాన్ని పెద్ద యెత్తున బ్యాంకుల సహకారంతోని ఋణం మంజూరు చేయడం జరుగుతుంది. మరియు క్రొత్తగా వచ్చే ఉగాది కానుకగా గౌరవ ముఖ్య మంత్రి గారు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రకటించారు. జలయజ్ఞానికి సంబంధించినంత వరకు కొంత అపవాదులు వేస్తున్నారు. 42 ప్రాజెక్టుల విషయములో మిగితా పార్టీలతో చర్చించి, టెక్నికల్ సిబ్బందితో చర్చించి అక్కడ రివీల్స్ జరిగాయి. ప్రతిపక్షాలు ఒక్క అవినీతి ఆరోపణలను కూడా ఋజువు చేయలేకపోయారు. అదే విధంగా స్థానిక సంస్థల విషయమునకు సంబంధించి ఒక పవర్స్ విషయంలో కూడా చర్యలు తీసుకోవడం జరిగింది . అదే విధంగా డి.పి.సి. constitution కూడా జరిగింది. అదే విధంగా విద్యకు సంబంధించిన వాటిపై కూడా అనేక పరమైనటువంటి అవకాశాలు కల్పించడానికి బిట్స్ ఫిలాని ...

(అంతరాయం)

బిట్స్ ఫిలానికి సంబంధించినటువంటి క్యాంపస్ ఇక్కడ హైదరాబాదులో పెడుతున్నారు. ఐఐటి లకు సంబంధించి ఇక్కడ క్యాంపస్ మెదక్ జిల్లాలో కానివ్వండి రాష్ట్రంలో మూడు ట్రిపుల్ ఐఐటి సంస్థలను ముఖ్యమంత్రి గారు ప్రారంభించబోతున్నటువంటి పరిస్థితిగానివ్వండి, మరి అదే విధంగా జవహర్ నాలెడ్జ్ సెంటర్సు అనేటటువంటి క్రొత్త కాన్సెప్ట్‌ను ప్రారంభించి మామూలు గ్రాడ్యుయేషన్ చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు జవహర్ నాలెడ్జ్ సెంటర్సులో కోచింగ్ తీసుకున్నటువంటి వారు క్యాంపస్ సెలెక్షన్స్ లో పెద్ద యెత్తున రిక్రూట్‌మెంటు జరుగుతుంది. అనేక

మందికి ఉద్యోగావకాశాలు వస్తున్నాయని చెబుతూ, క్రొత్తగా ప్రభుత్వపరంగా మూడు మెడికల్ కాలేజిలు ప్రారంబించారని చెబుతూ, వెల్ఫే ర్‌కు సంబంధించినంతవరకుకూడా మరి గణనీయంగా నిధులు పెంచడం జరిగిందని, బి.సి. విద్యార్థులకు కూడా మరి యస్.సి. యస్.టి. విద్యార్థులతో పాటుగా ఫీజు రీ ఎంబర్స్‌మెంటుకు సంబంధించినటువంటి కార్యక్రమము కూడా ఈ ప్రభుత్వం చేస్తుందని చెబుతూ, మరియు మైనారిటీకి మొదటి సంవత్సరమే ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేసినటువంటి విధానం కానివ్వండి, గత సంవత్సరం నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేసినటువంటి విదానం కానివ్వండి, అనేక మంది మైనారిటీ సోదర సోదరీమణులకు మరి ఉన్నత విద్య చదువుకోడానికి అవకాశాలు కల్పించారని కూడా చెబుతూ మీ ద్వారా గవర్నరు గారికి, వారి ప్రసంగానికి, రాష్ట్ర ప్రభుత్వం గత మూడు, నాలుగు సంవత్సరాలుగా చేపట్టిన కార్యక్రమాలకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపే అవకాశం ఇచ్చినందుకు ఆనందిస్తూ, మూడవ పేజి గవర్నరు ప్రసంగం - "ప్రపంచంలో ఎక్కడైనా సరే ఆకలి, దారిద్ర్యం అనేవి నాగరిక సమాజానికి కళంకం తెచ్చేవిగానే వుంటాయి. ఈ అరిష్టాలను తుదిగా నిర్మూలించడానికి రాష్ట్రంలో లోగడ మినహాయించిన వారి సాంఘీక, ఆర్థిక స్థితిగతుల్ని గణనీయంగా పెంపొందించేందుకు నా ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలలో అనేక చర్యలు చేపట్టిన సంగతి మీఅందరికి తెలియజేస్తున్నాను. అర్వై సంవత్సరాల ప్రజాస్వామ్యంలో అనేక ప్రభుత్వాలు పరిపాలించి, మారిపోయి, మరల పరిపాలించే అవకాశం తెచ్చుకున్న పార్టీలు, రాజకీయ నాయకులు, పెద్దల సభలో వున్నటువంటి అనుభవజ్ఞులు ఎంతో మంది పెద్దలు వారి విధానాలను, వారిని చూసే వుంటారు. అయితే అతి చిన్న వయస్సులో పెద్దల సభలో వచ్చినటువంటి ఈ అవకాశాన్ని ఒక దళితునిగా, బయట వున్నటువంటి సమాజాన్ని చూసినటువంటి సందర్భాలో కొన్ని అంశాలను మీకు ఇక్కడ మీ ముందు ప్రస్తావించదలచాను. ,ఒక తల్లి పురుడు పోసుకునే సమయములో బిడ్డ కెవ్వున కేక వేస్తె ఇంటి దగ్గర పురుడు పోసుకునే అవకాశాన్ని లేక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి డబ్బు ఖర్చు పెట్టుకునే స్థితి లేక అల్లాడుతున్నటువంటి ఆ తల్లికి, ఒక ప్రక్కనే చదువుకున్నటువంటి కుర్రాడు సెల్‌తోటి 1 0 8 అనే నెంబరు కొడితే, వాహనం వచ్చి ఆ తల్లిని ఆసుపత్రి దాకా తీసుకువచ్చిన తరువాత, ఆ తల్లి క్షేమంగా ప్రసవిస్తే , ఆ తల్లి, ఆ తల్లి చుట్టు వున్నటువంటి ఆ పల్లె సంతోషపడినటువంటి విధానం ఆరోగ్య శ్రీకి ముందున్నటువంటి విధానం కానివ్వండి ఈరోజు ఆరోగ్యానికి వున్నటువంటి ఒక ప్రధానమైనటువంటి అంశంగా డాక్టర్ రాజశేఖరరెడ్డిగారు తీసుకుని ఈ రాష్ట్రములో చేస్తున్న విధానం, ప్రపంచంలో అగ్రరాజ్యంగా మనం చెబుతున్నటువంటి అమెరికా, అమెరికాలో లాటిన్ అమెరికాకు ప్రక్కలో బల్లెమై పోయినటువంటి ఫెడరల్ క్యాస్ట్రో, కూబా సంబంధించినటువంటి అధ్యక్షులు, ఈరోజు పేపర్లన్నింటిలో చూసి వుంటారు, తల వంచని శిఖరం 4 9 సంవత్సరాలు, 33 వ సంవత్సరములో అధికారంను చేపట్టి 49 సంవత్సరములు అనర్గళంగా అధికారంలో వుండడానికి కారణం, ఆ దేశములో ఆరోగ్యం మీద పెట్టినటువంటి దృష్టి, ఆ దేశములో విద్య మీద పెట్టినటువంటి దృష్టి, ఈ రోజు ప్రధానంగా మనం చూస్తు వున్నాం . డాక్టర్ రాజశేఖరరెడ్డి గారు ఏదైతే తీసుకున్నారో ఈ ఆరోగ్య శ్రీ అనే పథకం, ఫెడరల్ క్యాస్ట్రో కమ్యూనిష్టు దేశం నుంచి తీసుకుని ఈరోజు రాష్ట్రములో వున్నటువంటి ఎనిమిది కోట్ల మందికి ఆరోగ్యాన్ని పంచుతున్నారనే దానికి, తారతమ్యాలు లేకుండా, పార్టీలు లేకుండా, పేదలు, ఉన్నతులు అని లేకుండా మానవుడు

అయినట్టువంటి ప్రతి వ్యక్తి తల వంచి నమస్కారం పెట్టాలని మాల మహానాడు తరపున నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అదే క్రమములో దీనితో పాటు చెప్పటం కోసం నేను చెప్పదలచుకో లేదు, అదే విధంగా విమర్శల కోసం కూడా చెప్పుకో దలచుకోలేదు. ఖచ్చితంగా అభివృద్ధి పనులు చేసినపుడు పాజిటివ్ యాంగిల్‌లోనే అభివృద్ధి సమాజం అని చెప్పుకునేటటువంటి మనం లిబరలైజేషన్, ప్రవేటైజేషన్, గ్లోబలైజేషన్ లలో ప్రతి ఒక్కరు కూడు, గుడ్డ, నీడ కోసం గాకుండా, నేను, నా కుటుంబం, నా family అని చూసుకునేటటువంటి మానవుడు ఈ సమాజంలో వున్నాడు ఈరోజుల్లో. అందుకే మీరు చూడండి, దున్నే వాడిదే భూమి నినాదం కనుమరుగవుతున్నది. ప్రజల కోసం అను నిత్యం పాటుపడుతున్నటువంటి కమ్యూనిస్టు పార్టీలు కూడా, ఓటు వేసే సమయానికి ఓటరు కూడ ఎటో వెళ్లిపోతున్నాడు. అయితే మొత్తం మీద కూడా ఏమి చూస్తున్నారంటే అభివృద్ధి వైపు తను, తన కుంటుంబం, తన family జరిగే క్రమములో లిబరలైజేషన్ పాలసీ ఒక వినూత్నమైనటువంటి మార్పును తీసుకువస్తున్న సమయములో , ఇక్కడ మనం ఈ రాష్ట్రములో పరిపాలిస్తున్నటువంటి పాలకులు గాని, పరిపాలించినటువంటి పాలకులుగాని, లేకపోతే ఈ పరిపాలనకు గురవుతున్నటువంటి వ్యక్తులుగా ఒక పాజిటివ్ యాంగిల్‌లో మనం ఈ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని మనం చూడాలని నేను చెప్పదలచుకున్నాను. ఆ విధంగా చూసినపుడు, ఈ రాష్ట్రములో ప్రధానంగా వృద్ధులు, వితంతువులు, అనాథలు, వికలాంగులు, వీళ్లందరి మీద ఏ ప్రభుత్వమైతే దృష్టిని పెడుతుందో, ఏ ప్రభుత్వమైతే వీళ్ల కోసం ప్లాన్ చేస్తుందో, irrespective of caste system , మీరు తీసుకోండి పెన్షన్ల వ్యవహారం. ఏ రాజకీయ పార్టీకి సంబందించినప్పటికి, ఏ కులానికి సంబంధించినప్పటికి వితంతువులుగా, లేకపోతే మహిళలుగా 60 సంవత్సరాల ఒక ముసలి వాళ్లుగా గుర్తించినపుడు, ఆ ఇస్తున్నటువంటి పెన్షన్ ఏదైతే వున్నదో తల్లిదండ్రులని పిల్లలు చూసినా చూడకపోయినా, మారుతున్నటువంటి కుటుంబ వ్యవస్థలో అమ్మను, నాన్నను చూసే అవకాశం కోల్పోయినటువంటి బిడ్డలు, అవకాశాన్ని కల్పించలేనటువంటి కోడళ్లు ఈ రోజు తల్లులందరూ కూడా, గ్రామాల్లో గాని, పట్టణాల్లో గాని రోదిస్తు వున్నారు, నా బిడ్డ నన్ను చూడడం లేదు, ఇలాంటి బిడ్డను నేను ఎందుకు కన్నానా అని కూడా తిట్టినటువంటి తల్లిదండ్రులున్నారు. ఆ బిడ్డల్ని శపించకుండా వుండే తల్లిదండ్రులు, బిడ్డలు చూడకపోయినా తల్లిదండ్రులు ముసలివాళ్లుగా దిక్కు లేకుండా అనాధాశ్రమములో చేరకుండా వారికి పుట్టకపోయినా సరే, డాక్టర్ రాజశేఖర్ రెడ్డిగారు ఇస్తున్నటువంటి ఆ పెన్షన్ విధానం ఏదైతే వుందో దాన్ని పాజిటివ్ యాంగిల్ లో చూడమని నేను చెప్పదలచుకున్నాను. ప్రధానంగా వున్న పేదరికంలో మగ్గుతున్నటువంటి దళితులు, ఈ రాష్ట్రములో రెండు కోట్ల మంది వున్న టువంటి దళితులు ఈ యాంగిల్ చూస్తున్నారని నేను చెప్పదలచుకున్నాను. అదే క్రమములో Irrigation Projects, జల యజ్ఞం . అది ఈరోజు డాక్టర్ రాజశేఖరరెడ్డి గారు ధైర్యంగా ప్రకటించారు, ఇది ఖచ్చితంగా ధన యజ్ఞమే అవుతుందని, జలయజ్ఞం ధన యజ్ఞం అయినపుడు ఇది గుప్తుల రాజ్యమవుతుందని కూడా చెప్పదలచుకున్నాను. అయితే దీనిలో జలయజ్ఞంలో వున్నటువంటి దళితులకి ఆ డ్యాంల క్రింద భూములు వున్నాయా. ఆ డ్యాంల క్రింద ఆ దళితులకు కనీసం ఒక ఎకరం భూమైనా కల్పించామా అని ప్రభుత్వం కూడా ఆలోచించాలని నేను కోరుతున్నాను.భుమి లేనటువంటి రైతులకు జలయజ్ఞాలు వచ్చినా, డ్యాంలు వచ్చిన వారు వ్యవసాయ కూలీలుగా మారిపోయి భూస్వాముల కబంధ హస్తాల్లో వారి తరానికి ఇంకొక తరమైనా సరే అక్కడ కూలీవానిగా మిగిలిపోయే అవకాశం కల్పించకుండా నిజంగా ఈ జల యజ్ఞం ధన యజ్ఞంగా మారి గుప్తుల రాజ్యం రావాలంటే దళితులకు భూములు ఇవ్వాలని నేను కోరుతున్నాను. భూములు

పంచుతూనే వున్నారు. 55 లక్షల ఎకరాల మిగులు భూములను పంచుతున్నామని ఈ రాష్ట్ర ప్రభుత్వము చెబుతూవున్నది. నాలుగు విడతలుగా భూముల్ని పంచుతూ వున్నారు.

మ.1.40

ఎన్ని కుటుంబాలు దీని వల్ల బ్రతుకు తున్నాయి? దాని నిగ్గు తేల్చమని ప్రభుత్వాన్ని, నాయ కులను దళితుల తరపున చెప్పదలచుకున్నా ను.

అదే క్రమంలో ఆదర్శ రైతుల గురించి చెప్పాలి. భూస్వామ్య వ్యవస్థలో ఈ రాష్ట్రంలో వ్యవ సాయం చేయాలంటే నాగలి పట్టుకోవాలి. ఇక్కడ ఏ భూస్వామీ నాగలి పట్టుకోవడం లేదు. చెట్టు కింద గొడుగు వేసుకుని గట్టు మీద కూర్చునే వ్యక్తి భూస్వామి అనే పేరుతో ఉన్నాడు. నాగలి పట్టుకునే వ్యక్తి ఈ రాష్ట్రంలో దళితుడిగా వ్యవసాయ కూలిగా ఉన్నాడు. ఈ దళితులలో వ్యవసాయ కూలిగా ఉన్నవారిని ఆదర్శ రైతులుగా చేసి ఉన్నారు. ఈ ఆదర్శ రైతుల్లో ఎంతమంది దళితులున్నారు? ఈ మారుతున్న టెక్నాలజీని వారికివ్వాలి. వారికి కూడా ఒకటి రెండు ఎకరాలివ్వండి. మారుతున్న టెక్నాల జీలో పెరుగుతున్న వ్యవసాయ రంగంలో ఈ రాష్ట్రానికి, దేశానికి అన్నం పెట్టే రైతుగా దళితుడిని కూడా చెయ్యనివ్వాలని కోరుతున్నాను.

అదే క్రమంలో జలయజ్ఞంతో బాటు రోడ్ల విస్తీర్ణం కూడా బ్రహ్మాండంగా సాగిపోతోంది. నెల రోజుల ముందు వార్త న్యూస్‌పేపరు చూస్తే అందులో అశోక చక్రవర్తి రోడ్ల కిరుపక్కలా చెట్లు నాటించెను, ఆ నాటించిన చెట్లను చంద్రబాబు నాయుడు గారి హయాంలో కొట్టివేసెను అని ఒక 8 వ తరగతి చదివే పిల్లవాడు రాశాడు. ఎందుకు కొట్టివేశారో ప్రస్తావించదలచుకోలేదు. నాలుగు లైన్ల రోడ్లు రావాల్సిందే. రోడ్లు వచ్చే క్రమంలో విస్తీర్ణం పేరుతో రోడ్డు పక్కన నివశిస్తున్న గుడిసెలను తొల గించే క్రమంలో మునిసిపాలిటీ కాని, ఎవరైనా సరే, ఆ పేదవారికి సరైన ప్రదేశంలో ఇళ్లు నిర్మించాలని కోరుతున్నాను. అదే క్రమంలో సాంఘిక సంక్షేమ హాస్టల్సును గుర్తించి మనం ప్రస్తావించాం. ప్రధా నంగా దాన్ని గురించిన విధానం పెరుగుతున్న బడ్జెటు అంకెల్లోకి నేను వెళ్లదలచుకోలేదు. వెడితే అంకెల గారడీ అని చెప్పేవారున్నారు. అయితే ఏది ఏమయినా వృద్ధి రేటు సాధించే క్రమంలో డెవల పింగ్ స్టేజి నుంచి డెవలప్డ్ స్టేజికి వెడుతున్నాం. అంటే ప్రధానంగా ఏ సూచికను తీసుకున్నాం అంటే, పేదవాడు మధ్య తరగతికి, మధ్య తరగతి నుంచి వచ్చిన వ్యక్తి ఉన్నతమైన ఆదర్శవంతమైన మనిషిగా జీవించే సమాజంలో బ్రతుకే బ్రతుకుతున్నాడా అనేది కూడా చూస్తాం. అయితే ఈ పేదవాడిని అభివృ ద్ధి చేసే క్రమంలో పేదవాడు ఈ రోజు పిల్లల్ని చదివించే స్తోమతు లేక కార్పొరేట్ స్కూల్సుకి పంప లేక ఇంగ్లీషు మీడియంలో చదివించ లేక దుర్భరమైన స్థితిలో పేదవాళ్లు, దళితులు ఆర్తిగా చూస్తున్న దిక్కు ఈ ప్రభుత్వం. ఈ ప్రభుత్వం వైపు చూస్తున్న పేద ప్రజలు వారి కోసం కడుతున్న సంక్షేమ హాస్టళ్లు ఏవైతే ఉన్నాయో వాటిని గత ప్రభుత్వం 9 సంవత్సరాలలో రూ. 100 కోట్లు స్కాలర్‌షిప్పులను మింగే సిన విధానం మీకు తెలుసు. అది ప్రస్తావించదలచుకోలేదు. రూ. 100 కోట్లు మింగేసిన ప్రభుత్వం ఒకవైపు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి, దళితులను విద్యకు దూరంగా చేస్తున్న విధానం కనిపిస్తోంది. ఇటీవలి కాలంలో కేంద్ర మంత్రి మీరా కుమార్ గారు ఒక భయంకరమైన జీవోను తెచ్చారు. ఎవరికైతే ఇంటర్మీడియెట్‌లో 60 శాతం మార్కులు రావో వారికి డిగ్రీలో స్కాలర్‌షిప్పు ఉండదని తెచ్చిన జీవో అది. మేము వెళ్లి మాట్లాడేం ఆమెతో. ఆమెకు జీవో ఇచ్చిన విధానం తెలియదు. మేము వెళ్లి ముఖ్య

మంత్రి గారిని అడిగితే వాళ్లిచ్చినా ఇవ్వకపోయినా మనమిద్దాం అన్నారు. ఇంటర్మీడియెట్‌లో 60 శాతం మార్కులు రావాలంటే అది సామాన్యమైన వ్యవహారం కాదు. అందులోనూ దళితుల పిల్లలకు 35 మార్కులు వస్తే, ఏదైనా పెద్ద చదువు చదివి, ఆ అరకొర చదువులతో స్కాలర్‌షిప్పులతో పెద్ద ఉద్యోగం చేసి, తనని, తన కుటుంబాన్ని బ్రతికించుకోవాలని ఆశిస్తున్న విద్యార్థులకి, వారి తల్లిదండ్రులకి ఇది భయంకరమైన భూతంలా కనిపిస్తోంది. అలాంటి వాటిని ఖచ్చితంగా తీసివేయాలి.

అదే క్రమంలో నోడల్ ఏజెన్సీని గత 15 సంవత్సరాలుగా దళితులు కోరుతున్నది గత 9 సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వం చేయలేదు. అయితే రాజశేఖర రెడ్డి గారు ఈ 4 సంవత్సరా లలో నోడల్ ఏజెన్సీని ఈ రాష్ట్రానికి, దళితులకు, ఒక వరంగా ఇచ్చారని గర్వకారణంగా చెప్పదలచుకు న్నాను. ఇచ్చిన క్రమంలో ఆ నోడల్ ఏజెన్సీకి కావలసిన బడ్జెటును కేటాయించాలని, అలా కేటా యించడం కోసం దళితులు, ఇక్కడున్న ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, మిగతా సంఘాలు ఖచ్చితంగా ముఖ్యమంత్రి గారికి చెప్పాలని, చెప్పే క్రమంలో ముఖ్యమంత్రి గారికి సమస్యలు చెప్పకుండా ఉండేవాడే పాపాత్ముడవుతాడు. ఖచ్చితంగా సమస్యలను తీసుకువెళ్లి చెప్పి, సాధించుకునే విధానం ఏదో అది చెయ్యండి.

డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారు చెప్పారు. ఒక ధర్నా చేయలేని పని ఒక డైలాగ్ చేయవ చ్చును. Why don't you use the dialogue? Yes, we are here to use the dialogue with C.M. garu. ఈ డైలాగ్ ద్వారా 8 నెలల్లో వచ్చిన ఎమ్మెల్సీ అవకాశాన్ని ఉపయోగించుకుని నా దగ్గరకు వచ్చే వాళ్లకు దాదాపు 25 లక్షలు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండు తీసుకురావడం జరిగింది. కాబట్టి దీనిని ఉపయోగించుకునే క్రమంలో గవర్నరు గారి ప్రసంగంలో ...

MR. DEPUTY CHAIRMAN: Now the House is adjourned to meet again at 10.00 AM tomorrow ie. 21st February, 2008.

(Then the House adjourned at 1.45 PM to meet again at 10.00 AM on Thursday, the 21st February, 2008.)

- - -